## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:103 | ఆదివారం నవంబర్ 09 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్



## రాహుల్ చేపలవేటపై మోదీ సెటైర్

**రాహుల్ గాంధీ చేపలవేటపై ప్రధాని మోదీ సెటైర్: బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ మత్స్యకారులతో కలిసి చేపల వేట కోసం చెరువులోకి దిగడాన్ని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు.**

**మోదీ వ్యంగ్యం: ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ మోదీ సెటైర్ వేశారు.**

**రాహుల్ చేపల వేట వివరాలు: కొన్ని రోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో రాహుల్, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు ముకేశ్ సాహ్నీతో కలిసి చేపలు పట్టారు.**

**హామీలు: రాహుల్ గాంధీ మత్స్యకారుల సమస్యలు తెలుసుకుని, వేట నిషేధిత కాలంలో రూ. 5 వేల ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్‌ల ఏర్పాటు వంటి హామీలు ఇచ్చారు.**

బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార, విపక్ష పార్టీలు పదునైన వ్యాఖ్యలతో విమర్శలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగారు. దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. పేజి 2లో

## 'పేపర్‌లో మధ్యాహ్న భోజనమా'..!

## హృదయం ముక్కలైందన్న రాహుల్

**మధ్యప్రదేశ్‌లో మధ్యాహ్న భోజనం వివాదం: మధ్యప్రదేశ్‌లోని శ్యోపుర్ జిల్లా పాఠశాలలో చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్‌పేపర్‌లో వడ్డించడంపై వివాదం.**

**రాహుల్ గాంధీ స్పందన: కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఈ దృశ్యాలను 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసి, తన హృదయం తల్లడిల్లిందని, దేశ భవిష్యత్తుకు కనీస గౌరవం దక్కడం లేదని విమర్శించారు.**



2లో

## అవును.. లాలూ తరహాలో కుంభకోణాలు చేయలేరు:

## అమిత్ షా



2లో

**పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ.. ప్రతి అక్రమ వలసదారుడిని గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామన్నారు.**



## ఎర్రచందనం గోదామును పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్



మామండూరు: తిరుపతి జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. మామండూరు అటవీ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతో పాటు శేషాచలంలో మాత్రమే కనిపించే అరుదైన మొక్కలు పరిశీలించి అటవీ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. నేపియర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ నుంచి మొత్తం అటవీ ప్రాంతాన్ని వీక్షించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధక ఆపరేషన్స్, టాస్క్ ఫోర్స్, అటవీ సిబ్బంది కూంబింగ్ తదితర వివరాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించిన అనంతరం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో అటవీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# కుప్పం అభివృద్ధికి కొత్త దిశ



కుప్పంలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, ఎస్ఐబీపీల ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన ఆమోదం తెలిపేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన ప్రాంతమైన కుప్పం ఇప్పుడు అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

పేజి 2లో

**రూ.2200 కోట్లతో 7 పరిశ్రమలు**
**ఒకే రోజు 7 సంస్థలకు శంకుస్థాపన**
**22,330 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి**
**ఎగుమతుల హబ్‌గా కుప్పం తీర్చిదిద్దుతాం**
**స్కిల్ డెవలప్‌మెంట్, మహిళా పార్కు**
**100% సోలార్ నియోజకవర్గ లక్ష్యం**
**వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూయర్ పాలసీ**
**హంద్రీ-నీవా ద్వారా కరవు దూరం**
**త్వరలో రూ.6,339 కోట్లతో మరో 8 సంస్థలు**

## ప్రజల దృష్టి మళ్లించేందుకే రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం: కిషన్ రెడ్డి




2లో

హైదరాబాద్: ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడరని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. హామీల అమలులో సీఎం రేవంత్ వైఫల్యం చెందారని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

## కళ్యాణదుర్గంలో భక్త కనకదాస జయంతి ఉత్సవాలు

**లోకేష్ చేతుల మీదుగా కాంస్య విగ్రహావిష్కరణ**
**9 అడుగుల కనకదాస విగ్రహం ఏర్పాటు**
**బైపాస్ సర్కిల్‌కు నామకరణం**
**వేలాది మందితో లోకేష్ భారీ ర్యాలీ**
**కురుబల ఆరాధ్య దైవంగా కనకదాసు**



2లో

# తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ప్రధాని మోదీ బర్త్‌డే విషెస్



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఇక, ఏపీ సీఎం చంద్రబాబు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా తెలంగాణ సీఎంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

**రేవంత్‌రెడ్డి ప్రజాసేవలో కొనసాగాలి: చిరంజీవి**



రేవంత్‌రెడ్డికి ప్రముఖ నటుడు చిరంజీవి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో కొనసాగాలని పేర్కొన్నారు.

**రేవంత్‌కు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు**



రేవంత్‌రెడ్డికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని, సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆయనకు భగవంతుడు అందించాలని ఆకాంక్షించారు.

## సర్వీసులతో పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం: మంత్రి టీజీ భరత్



2లో

## అదుపుతప్పి ఆరుగురిని ఢీకొట్టిన కారు.. ముగ్గురి మృతి




2లో

# నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్



**జనసముద్రం న్యూస్ నవంబర్ 08 : డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన పొనుగోటి బాస్కర్ రావు కుమారుడు పవన్ కుమార్ కు శనివారం హైదరాబాదులో జరిగిన వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించి, వదువరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ డిండి మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్రావు,మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో యువకుడి గల్లంతు





**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 08**
ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం లో బాదంపల్లి గ్రామ గోదావరి పుష్కర ఘాట్ సమీపం లో పొనకల్ పట్టణ వాసి గుండా శ్రావణ్ స్నానానికి వెళ్లి ప్రమాద శాత్తు కాలు జారి గోదావరి ప్రవాహం లో కొట్టుకు పోయి గల్లంతయ్యాడు.వివరాల్లోకి వెళితే శు క్రవారం రోజున గుండా శ్రావణ్ కుమార్ వల్ల నానమ్మ సంవత్సరికం ముగించుకొని. శనివారం ఉదయం గంగా స్నానం కోసం బాదంపల్లి గోదావరి పుష్కర ఘాట్ సమీపం లో స్నానం చేయడం కొరకు నదిలోకి దిగాడు స్నానం చేస్తూ మిత్రుడిని ఒక ఫోటో తియ్యమని అడగగా ఫోటో తీస్తున్నా సమయంలో కాలు జారి నది ప్రవాహం లో కొట్టుకు పోయాడు. జన్నారం పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టిన ఫైర్ స్టేషన్ వారి సహాయం తీసుకున్న ఎలాంటి ఆచూకీ దొరక పోవడం తో
మళ్ళీ గాలింపు చర్యలు తీసుకుంటామని జన్నారం మండల పోలీసులు తెలిపారు.

# సుప్రీంకోర్టు ఆదేశాలతో వీధి శు నకాలపై జీహెచ్ఎంసీ ప్రత్యేక డ్రైవ్



హైదరాబాద్: సుప్రీంకోర్టు ఆదేశాలతో వీధి శునకాలపై జీహెచ్ఎంసీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, క్రీడా సముదాయాలు, రవాణా కేంద్రాల వద్ద వీధి శునకాలను పట్టుకొని జంతు సంరక్షణ కేంద్రాలకు తరలిస్తోంది. కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ వెంటర్నరీ విభాగం సిబ్బంది.. తొలి రోజు పలు ఆసుపత్రుల వద్ద నిర్వహించిన డ్రైవ్‌లో మొత్తం 277 వీధి కుక్కలను పట్టుకున్నారు. వాటిని స్టెరిలైజ్ చేసి జంతు సంరక్షణ కేంద్రాలకు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల ప్రాంగణాల తర్వాత పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు సహా ఇతర పబ్లిక్ ప్రదేశాల్లో ఈ డ్రైవ్‌ను చేపడతామని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ వెల్లడించారు.

# కుప్పం అభివృద్ధికి కొత్త దిశ

మొదటి పేజీ తరువాయి

**పెట్టుబడులు, ఉపాధి:**
ఒకే రోజు ఏడు సంస్థలకు శంకుస్థాపన చేసుకున్నామని, ఈ కంపెనీల రాకతో ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా, మొబైల్ భాగాల తయారీలో ప్రసిద్ధి చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లు, సమీకృత డెయిరీ ప్లాంటు కోసం శ్రీజా డైరీ రూ.290 కోట్లు, డెయిరీ ప్రోటీన్ తయారీ సంస్థ ఏస్ ఇంటర్నేషనల్ రూ.525 కోట్లు, వంట నూనెల తయారీకి ఎస్‌వీఎఫ్ సోయా రూ.373 కోట్లు, జ్యూస్, జాం యూనిట్‌కు మదర్ డైరీ రూ.260 కోట్లు, ఎలక్ట్రిక్ వాహనాల కేంద్రానికి ఈ%-%రాయ్స్ ఈవీ రూ.200 కోట్లు పెట్టుబడి పెడుతున్నాయని వివరించారు.

**మహిళా శక్తికి ప్రాధాన్యం**
డ్వాక్రా వ్యవస్థను ప్రారంభించామని, ఇప్పుడు ఆ వ్యవస్థ పెద్ద ఎత్తున ఆర్థిక కార్యాకలాపాలు నిర్వహించగలుగుతోందని తెలిపారు. ఏఎల్ఈఏపీ మహిళా పార్క్ ద్వారా స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడేలా రూ.27 కోట్లతో పార్కు అభివృద్ధి చేస్తోందని, దీని ద్వారా 4,000 మంది మహిళలకు ఉపాధి, శిక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

**భవిష్యత్తు లక్ష్యాలు**
పబ్లిక్ పాలసీలతో చరిత్రను తిరగరాయవచ్చని, "వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్‌ప్రెన్యూయర్, వన్ ఫ్యామ్లీ-వన్ ఏఐ నిపుణుడు" అనే పాలసీలు చరిత్రను తిరగరాస్తాయని తెలిపారు. కుప్పం నియోజకవర్గాన్ని 100 శాతం సోలార్ పవర్ వినియోగించుకునే నియోజకవర్గంగా చేయాలనుకుంటున్నామని తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, కుప్పానికి జాతీయ రహదారులు, రైల్వే అనుసంధానం ఉందని, ఎయిర్ కనెక్టివిటీ పెంచేలా చూస్తున్నామని తెలిపారు.

**మరిన్ని పెట్టుబడులు**
త్వరలో మరో 8 పరిశ్రమలు రూ.6,339 కోట్ల పెట్టుబడితో కుప్పానికి రానున్నాయని, దీంతో 43 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కుప్పం బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్, ఫుట్ వేర్, ఇన్నోవేషన్ హబ్‌గా రూపుదిద్దుకోనుందని తెలిపారు. 700 కిలోమీటర్లకు పైగా దూరం నుంచి హంద్రీ-నీవా ద్వారా నీళ్లు తెచ్చి కుప్పానికి కరవును దూరం చేశామని, తాగు, సాగు నీరు, పరిశ్రమలకు అవసరమైన నీరు పుష్కలంగా లభించనుందని ముఖ్యమంత్రి తెలిపారు.

# కళ్యాణదుర్గంలో భక్త కనకదాస జయంతి ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త, కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాస 538వ జయంతి రాష్ట్ర స్థాయి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**విగ్రహావిష్కరణ, ర్యాలీ:**
కళ్యాణదుర్గం పట్టణం, హిందూపురం రోడ్డు, బైపాస్ సర్కిల్‌లో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటు చేసిన 9 అడుగుల భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. బైపాస్ సర్కిల్‌కు భక్త కనకదాస సర్కిల్‌గా నామకరణం చేశారు. అంతకుముందు బైపాస్ సర్కిల్‌కు వేలాది మంది మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి మంత్రి లోకేష్ భారీ ర్యాలీగా వెళ్లారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

**పాల్గొన్నవారు:**
ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ం

# ప్రజల దృష్టి మళ్లించేందుకే రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం: కిషన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

"ప్రజల దృష్టి మళ్లించేందుకు నాపై, భాజపాపై రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపా కలిసిపోయాయని తప్పుడు ప్రచారం చేశారు. గతంలోనూ ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఇలానే చేశారు. నాపై వ్యక్తిగత విమర్శలకు దిగినా.. నేను భయపడను. తెలంగాణ అభివృద్ధి విషయంలో రేవంత్ సర్టిఫికెట్ నాకు అవసరం లేదు. ఈ రాష్ట్ర అభివృద్ధికి భాజపా ఏం చేసిందో ప్రజలకు తెలుసు.
ఆ రెండు పార్టీల మాదిరి భాజపా అవినీతి, కుటుంబ పార్టీ కాదు. ఇచ్చిన హామీలు అమలు చేయడమే భాజపాకు తెలుసు. మా పాలనపై చిన్న అవినీతి ఆరోపణ కూడా రాలేదు. ఫేక్ వీడియోలతో మా పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ అభివృద్ధిపై నా వివరణ విన్నే ధైర్యం కేసీఆర్, రేవంత్‌రెడ్డికి ఉందా? కాంగ్రెస్ హైకమాండ్‌కు భయపడి రేవంత్‌రెడ్డి.. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. సీఎం రేవంత్ రెడ్డిది ఫెయిల్యూర్ ప్రభుత్వం" అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

# కొలికపూడి, కేశినేని వివాదం.. చంద్రబాబు చేతికి క్రమశిక్షణ కమిటీ నివేదిక



అమరావతి: ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తెదేపా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వ్యవహారంపై రూపొందించిన నివేదికను క్రమశిక్షణ కమిటీ, ఆ పార్టీ అధినేత చంద్రబాబుకు అందజేసింది. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో క్రమశిక్షణ కమిటీ శనివారం భేటీ అయ్యింది. కమిటీ సభ్యులు కొనకళ్ల నారాయణ, వర్ల రామయ్య, పంచుమర్తి అనురాధ తదితరులు సమావేశమయ్యారు. తిరువూరు వివాదంపై ఇద్దరు నేతలతో విడివిడిగా మాట్లాడిన కమిటీ.. వారి నుంచి వివరణ తీసుకుంది. నేతలు ఇచ్చిన వివరణతో పాటు స్థానిక పరిస్థితులపై రూపొందించిన నివేదికను క్రమశిక్షణ కమిటీ.. చంద్రబాబుకు అందజేసింది. నివేదికను అధ్యయనం చేసి చంద్రబాబు ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్

మొదటి పేజీ తరువాయి

కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకుగానూ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్‌ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారని కాంగ్రెస్ వెల్లడించింది.

**ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం: ప్రియాంక**
రూ.10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టొచ్చని భాజపా భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ విమర్శించారు. కతిహార్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు (%ూాంంవఎశ్రీఎ జుశ్రీవష్ఱఅశీఅం%). "ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని తన ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకే అప్పగిస్తున్నారు. ఆయన కట్టా (నాటు తుపాకీ) వంటి పదాలను ఉపయోగించి, ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు" అంటూ దుయ్యబట్టారు. ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించే దిశగా రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

# 'పేపర్‌లో మధ్యాహ్న భోజనమా'..!

మొదటి పేజీ తరువాయి

మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు న్యూస్‌పేపర్‌లో మధ్యాహ్న భోజనం వడ్డించినట్లు కనిపిస్తున్న దృశ్యాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ఇది చూసి తన హృదయం తల్లడిల్లిందన్నారు. ఇంత దయనీయ స్థితిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు.
"మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్‌పేపర్‌లో వడ్డిస్తున్నట్లు తెలుసుకుని నా హృదయం ముక్కలైంది. ఈ పిల్లలపైనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కానీ, వారికి కనీస గౌరవం దక్కడం లేదు. అక్కడ అభివృద్ధి అంతా భ్రమే. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని అధికారంలోకి వస్తున్నారు. ఇటువంటి దుర్భర స్థితిలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.
శ్యోపుర్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఈ వీడియో తీసినట్లు సమాచారం. ఈ వ్యవహారం కాస్త నెట్టింట వైరల్‌గా మారడంతో.. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సిబ్బంది సేవలను నిలిపివేశారు. నెటిజన్లు దీన్ని ఖండించారు. మధ్యాహ్న భోజనం అనేది పిల్లల హక్కు అని పేర్కొన్నారు. పోషకాహారం పేరిట అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారంటూ విమర్శించారు.

# అవును.. లాలూ తరహాలో కుంభకోణాలు చేయలేరు:

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌లు 'సీమాంచల్'ను చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా ఆరోపించారు. పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ.. ప్రతి అక్రమ వలసదారుడిని గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా తేజస్వీ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ.. ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోదీ కుంభకోణాలు చేయలేరని చురకలంటించారు."బిహార్‌లో 160 స్థానాల్లో విజయం సాధించి ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే సగం రాష్ట్రం కాంగ్రెస్-ఆర్జేడీ కూటమికి తలుపులు మూసివేసింది. రాహుల్, తేజస్వీలు కలిసి సీమాంచల్ ప్రాంతాన్ని చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి, ఎన్నికల జాబితా నుంచి వారి పేర్లను తొలగిస్తాం. వారి దేశానికి పంపిస్తాం" అని అమిత్ షా పేర్కొన్నారు. రైల్వేలో లాలూ ప్రసాద్ యాదవ్ తీసుకొచ్చిన లాభాలను ప్రధాని మోదీ ఏడు జన్మలెత్తినా తీసుకురాలేరంటూ ఇటీవల తేజస్వీ యాదవ్ చేసిన విమర్శలకు గట్టిగా బదులిచ్చారు. ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోదీ కుంభకోణాలు చేయలేరంటూ ధ్వజమెత్తారు.

**'ఓటు చోరీ' ఆరోపణలు నిరాధారం..**
రాష్ట్రంలో ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యలు నిరాధారమైనవని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. వాటికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఉంటే ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని సూచించారు. రోహ్‌తాస్‌లో ఎన్నికల ప్రచార సభలో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పార్టీ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, అందుకే ఆ పార్టీ నేత అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కులం, మతం పేరుతో కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. సాయుధ బలగాలను రాజకీయాల్లోకి లాగొద్దని ఈ సందర్భంగా రాహుల్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# సర్వీసులతో పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం: మంత్రి టీజీ భరత్

మొదటి పేజీ తరువాయి

కర్నూలు: రాష్ట్రంలో విస్తృతంగా బస్సు సర్వీసులు పెంచడం వల్ల పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని ఏపీ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నుంచి విశాఖకు నూతనంగా 3 ఏసీ బస్సు సర్వీసులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల బస్సు ప్రమాదాలు జరగడం ఎంతో బాధాకరమన్నారు. ఆటోమేటిక్ స్ప్రింక్లర్ సిస్టమ్ బస్సులో ఉంటే ఇంత మంది ప్రాణాలు పోయేవి కాదన్నారు. బస్సుల్లో భద్రత ప్రమాణాలపై ప్రధాని మోదీకి లేఖ రాసినట్లు తెలిపారు. త్వరలోనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి చర్చిస్తానన్నారు.

# అదుపుతప్పి ఆరుగురిని ఢీకొట్టిన కారు.. ముగ్గురి మృతి

మొదటి పేజీ తరువాయి

కిర్లంపూడి: కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది (%జతీఅఎవ చీవషం%). ఓ కారు టైరు పేలడంతో.. అదుపుతప్పి ఆరుగురి పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను సోమవరానికి చెందిన కొండబాబు(30), ఆనందరావు(60), ఏలేశ్వరానికి చెందిన రాజు(60)గా గుర్తించారు. బస్సు షెల్టర్‌లో ప్రయాణికులు ఉండగా ఆరుగురిపైకి ఈ కారు దూసుకెళ్లింది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘటనాస్థలికి హుటాహుటిన వెళ్లి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# అభ్యంతరకర వ్యాఖ్యలు.. మాజీ మంత్రి అప్పలరాజుకు పోలీసుల ప్రశ్నలు

కాశీబుగ్గ: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో మాజీ మంత్రి, వైకాపా నేత సీదిరి అప్పలరాజును పోలీసులు విచారిస్తున్నారు. గతేడాది ప్రభుత్వంపై ఆయన సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో కేసు నమోదు చేసిన పోలీసులు... ఇవాళ ఉదయం పలాసలోని ఆయన నివాసానికి వెళ్లి నోటీసులు అందజేశారు. శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు అప్పలరాజు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌కు చేరుకోగా.. అప్పటి నుంచి ఆయన్ను పోలీసులు విచారిస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## ధాన్యం అమ్మిన రైతులకు ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.08) జనసముద్రం న్యూస్ భువనగిరి:-

గత 30 రోజులకు పైగా ఐకెపి కేంద్రంలో వరి దాన్యము తెచ్చుకొని రైతులు కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వము ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యముకు వెంటనే డబ్బులు వారి వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వానికి సూచించారు.శనివారం రోజున భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు అప్పులు చేసి పంట పండిస్తే అధిక వర్షాలతో పంట దెబ్బతిని ఉన్న కాస్త వరి ధాన్యాన్ని



మార్కెట్లోకి తెస్తే కొని నాధుడే లేదని ఆవేదన వెలిబుచ్చారు.బస్వాపురం వైకెపి కేంద్రంలో వంద మందికి పైగా రైతులు మార్కెట్లకు తెచ్చి గత 30 రోజులుగా కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.ఇప్పటికే రైతులు మార్కెట్లకు తెచ్చిన ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి సరైన వసతులు లేక పలుమార్లు తడిసి ఇబ్బందులు పడ్డారని,ధాన్యం నిలువ కోసం ఒక్కొక్క రైతు 10 నుంచి 15వేల రూపాయలు ఖర్చు మరియు ఆరబెట్టడానికి ఒక్క దగ్గర పోయడానికి కూడా కూలీలకు ఖర్చు చేయవలసి వస్తుందని,ఇంత చేసిన వెనువెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి లేదని అన్నారు.బస్వాపురం గ్రామానికి ముత్తిరెడ్డిగూడెం,తిమ్మాపురం గ్రామాల నుండి కూడా రైతులు ధాన్యాన్ని తెచ్చి ఇబ్బందులు పడుతున్నారని 30 రోజులు గడిచిన ఒక లారీ లోడు మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయడం ఎట్లా కరెక్టఅని అధికారులను ప్రశ్నించారు.మార్కెట్ కు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం,అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని,ఇప్పటికైనా తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి,ధాన్యాన్ని అమ్మిన రైతులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని,లేనిచో పెద్ద ఎత్తున రైతుల చేత ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ,మండల కమిటీ సభ్యులు మధ్యపురం బాల్ నరసింహ,శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్,మాజీ శాఖ కార్యదర్శులు ఉడుత విష్ణు,నరాల చంద్రయ్య,నాయకులు ఉడుత (కొండ్రీ) వెంకటేష్,రాసాల నర్సింహ,రైతులు గాండ్ల నర్సింహ,ఉడుత రామచంద్రం,రాసాల వీరస్వామి,ఎర్రబోయిన వెంకటేష్,రచ్చ హరినాథ్,బొజ్జ వెంకటేష్,బోనగిరి జమ్మయ్య,రాసాల ధనమ్మ,రాసాల లలిత,వర్రె వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయ చెక్కును అందజేసిన సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ నవంబర్ 8



కొనరావుపేట మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన పునిగోటి మనోహర్ రావు అనే వ్యక్తి గతంలో విద్యుత్ షాక్ ప్రమాదం వలన మరణించడం జరిగింది పునిగోటి మనోహర్ రావు భార్య పునీగోటి సుష్మ గారికి ఆర్థిక సహాయంగా సెస్ సంస్థ నుండి సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి 5,00000 (ఐదు లక్షల) చెక్కును ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సెస్ ప్రతినిధులు రఘురాములుగౌడ్ గారు మామిళ్ల అంజయ్య పెద్ది వెంకటేశం జలగం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయ చెక్కును అందజేసిన సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి

కొనరావుపేట మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన పునిగోటి మనోహర్ రావు అనే వ్యక్తి గతంలో విద్యుత్ షాక్ ప్రమాదం వలన మరణించడం జరిగింది పునిగోటి మనోహర్ రావు భార్య పునీగోటి సుష్మ గారికి ఆర్థిక సహాయంగా సెస్ సంస్థ నుండి సెస్ వైస్ చైర్ సకినేని మధుసూదన్ ఐలేని సంపత్ దేవయ్య తిరుపతి ముత్తయ్య శ్రీనివాస్ సంజీవ్ సెస్ ఏఈ దివ్య లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం లైన్మెన్ శ్రీనివాస్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జగిత్యాల అభివృద్ధి కి అందరితోకలిసి పనిచేస్తా జగిత్యాల శాసనసభ్యులు

## చట్ట విరుద్ధంగా ఉన్నట్లయితే అట్టి సముదాయాలపై తగుచర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ ను కోరుతున్నా

జగిత్యాల నవంబర్ 08 జన సముద్రం జిల్లా ప్రతినిధి

ప్రజా జీవితం లో బురద జల్లే ప్రయత్నం చేయడం పరిపాటిగా మారింది.నిరాధార ఆరోపణలు చేయటం మానుకోవాలి.

73ఏండ్ల క్రితం జరిగిన విషయాన్ని 7 ఏండ్ల క్రితం ఎమ్మెల్యే అయిన నాపై మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రావణి ఆరోపణలు అర్ధరహితం ఆది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా..

జగిత్యాలలో నాకు అన్ని వర్గాల స్నేహితులు ఉన్నారు వ్యాపారవేత్తలు కూడా ఉన్నారు.ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతం కావడంలో నా మద్దతు ఎప్పటికీ ఉండదు. నాపై ఆరోపణలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ వివాద కాంప్లెక్స్ లో వ్యాపార ప్రారంబానికి వెళ్లారు...మాజీ మంత్రి కూడా ఎంపీ ఎన్నికల ఓట్ల సందర్భంగా వ్యాపారవేత్త ఇంటికి వెళ్ళి అల్పాహారం చేశారు.

### నా పై అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నా...

ఆరోపణలు చేసే ముందు ఆలోచన చేయాలి.చట్ట వ్యతిరేక విధానాలకు మద్దతు నాకు నా కుటుంబానికి అవసరం లేదు ఉండదు.

నా జీవితం తెరచిన పుస్తకం జగిత్యాల ప్రజలందరికీ తెలుసు,బురద జల్లే ప్రయత్నం చేయడం వల్లనే బురద కడుక్కోవడానికి ప్రజలకు అన్ని విషయాలు తెలియాలని ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది...ఏ విషయం లో నైనా మీడియా ప్రతినిధులకు వివరణ ఇస్తా అసత్య ప్రచారాలు,వార్తలు



రాయవద్దని కోరుతున్న..అన్ని వేళలా ప్రింట్ ఎలక్ట్రానిక్ మిత్రులు అండగా ఉన్నారు.అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద బ్యాంక్ లోన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు సేకరించి జగిత్యాల కు అత్యధికంగా 50 కోట్లు నిధులు మంజూరు,ఆర్మూరు 18.70 కోట్లు, బోధన్ 18.70 కోట్లు నిజామాబాద్ కు 32 కోట్లు మంజూరు చేయటం జరిగింది..నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రాలకు అప్పు గా వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 7 ఏండ్ల లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రం జగిత్యాల కు 50 కోట్లు,రాష్ట్ర ప్రభుత్వం నిధులు 12 కోట్లు మొత్తం గా 62.50 లక్షల కోట్లు,రాయికల్ పట్టణ అభివృద్ధి కి 15 కోట్లు మంజూరు చేయటం జరిగింది అన్నారు.కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని చెప్పడం వారి అవగాహన లోపం జగిత్యాల అభివృద్ధి కి అందరితో

కలిసి పనిచేస్తా ప్రజల డబ్బు ప్రజలకు అందించే విదంగా కృషి చేయటం ప్రజా ప్రతినిధులు బాధ్యత నిధులు తెస్తే ఓర్వలేకనే జగిత్యాల అభివృద్ధికి అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారు.

కేంద్రీయ విద్యాలయం..జగిత్యాల తిప్పన్న పెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు, రోళ్ళవాగు పర్యావరణ అనుమతులు పరిష్కారం తదితర



ప్రతిపాదనలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం నా వంతు బాధ్యత..కేంద్ర రాష్ట్రాలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యం. రాజకీయాల్లో విలువలు ప్రదానం...

నష్ట పరిహారం చెల్లించి యావర్ రోడ్డు విస్తరణ చేయటం నా ప్రధాన అతి ముఖ్యమైన లక్ష్యం...

జగిత్యాల ప్రజలు చైతన్య వంతులు వారికి అన్ని తెలుసునని అన్నారు.138 సర్వే నంబర్ భూమిలో ఉన్న కృష్ణ పెట్రోల్ బంక్,బాలకృష్ణ బార్ స్వాగత్ బార్ లు ఇతర వ్యాపార సముదాయాలు జగిత్యాల మున్సిపల్ భూమికి సంబంధించి చట్ట విరుద్ధం గా ఉన్నట్లయితే అట్టి సముదాయాల పై తగుచర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ ను కోరుతున్నా.ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్,బాలే శంకర్,క్యాదసు నాగయ్యా,చెట్పల్లి సుధాకర్,ముస్కు నారాయణ రెడ్డి,కుసరి అనిల్,దుమాల రాజ్ కుమార్,బద్దం జగన్,పంబల రాము,శ్రీనివాస్, తిరుమలయ్య,బోడ్ల జగదీష్,అహమ్మద్,కోరే గంగమల్లు, రామ్మోహన్ రావు,గుర్రం రాము, క్యాదసు నవీన్,కూతురు శేఖర్, అరుముల్ల పవన్,దాసరి ప్రవీణ్,పోతునుక మహేష్,లవంగ రాజేందర్,రామకృష్ణ రెడ్డి,శరత్ రావు, రంగు మహేష్,శ్రీరామ్ భిక్షపతి,ప్రవీణ్ రావు,గౌస్,వంశీబాబు,గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రెండు సిమెంట్ బెంచీలు ఏర్పాటు,



జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిది నవంబర్ 8:

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రెండు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేసిన కోటపల్లి వాస్తవ్యులు ఉపాధ్యాయులు పనకంటి అరుణ -సురేష్ , వారి కుమారుడు పనకంటి కపిల్ కి కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు.కోటపల్లి ఆసుపత్రితో పాటు మండల ప్రజల సౌకర్యార్థం మరో రెండు సిమెంట్ బెంచిలను ఏర్పాటు చేయడం జరిగింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొర్రె మహేందర్

జనసముద్రం న్యూస్ 08 ఎల్కతుర్తి మండలం

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించరు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొర్రె మహేందర్ హాజరయ్యారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆదేశాల మేరకు వేడుకలను ఘనంగా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గొర్రె మహేందర్



మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రంలో విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఆరు గ్యారంటీలు సమర్ధంగా అమలవుతున్నాయి అని తెలిపారు నిరుపేదలు మధ్యతరగతి ప్రజలకు నిజమైన ఆశాకిరణంగా మారిన ప్రభుత్వం ఇది అన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది అని పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వసతులు వైద్య సేవలు రైతులకు మద్దతు మహిళలకు ప్రోత్సాహం ప్రతి వర్గానికీ సమాన న్యాయం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండాల తిరుపతి హుస్నాబాద్ నియోకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల చైతన్య మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల స్వామి హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శనిగరపు సాహూ ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ అంబాల జగన్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ రాజుయాదవ్ చింతనపల్లి గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు దేవకార్ కృష్ణ బొంకూరి క్రాంతి.సాతూరి శ్రీకాంత్ కడారి శీను గొర్రె కుమార్ రెడ్డి శీను.బొంకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి పుట్టినరోజు ప్రత్యేక పూజలు



జనసముద్రం న్యూస్ కరీంనగర్ కరీంనగర్, నవంబర్ 08

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాలతో, జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి అనుమతితో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ మార్కెట్ రోడ్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్యమంత్రి ఆరోగ్యంగా, సుదీర్ఘంగా ప్రజాసేవ చేయాలని ఆకాంక్షిస్తూ మహిళా కాంగ్రెస్ నాయకులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం.వెంకటేశం గౌడ్ నియమాకం

జనసముద్రం న్యూస్ నవంబర్ 08

జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం వెంకటేశం గౌడ్ నీ నియామకం చేశారు. మల్లం వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ మేమెంతో మాకంత బీసీ లా జనాభా దామాష ప్రకారం విద్యా, ఉద్యోగాలలో 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేర్చి విద్య ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికలలో



బీసీ రిజర్వేషన్ అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు అత్యధిక శాతంలో గెలుపొందడం కోసం ప్రతి బీసీ బిడ్డ ఒక యజ్ఞం లాగా పనిచేసి బీసీల సత్తా చాటుతూ రాబోయే 2028 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో 60 మంది బీసీ బిడ్డలను ఎమ్మెల్యేలు గా గెలుపుంచుకొని బీసీ ముఖ్యమంత్రి నీ పీఠం పై కూర్చోబెట్టడమే తమ ముందు ఉన్న ప్రథమ కర్తవ్యం అని ఆ దిశగా పనిచేయడానికి జాతీయ వ్యవస్థపాక అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో నేను ముందు ఉంటానని నా నియమాకం కీ సహకరించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపీనాథన్ గౌడ్ కట్టేకోల రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో కొక్కొరోకో కోళ్లు కలకలం

**ఎల్కతుర్తి సమీపంలోని పంట పొలాల్లో కోళ్ల సందడి**
**దాదాపు వెయ్యి పైన నాటు కోళ్లను ఎవరు వదిలారు**
**ఇది ఏదైనా వ్యాపార కుట్ర లేక వైరస్ వ్యాప్తి వెనుక దాగిన ప్రణాళిక అని స్థానిక ప్రజలు సందేహిస్తున్నారు.**
**సందేహాలను నివృత్తి చేయడానికి కోళ్లను ల్యాబ్ కి పంపిన పశు వైద్యులు**
**ల్యాబ్ లో కోళ్లకు ఎటువంటి వైరస్ లక్షణాలు లేవు పశువైద్యులు దీపిక రెడ్డి**



జనసముద్రం న్యూస్ 08 ఎల్కతుర్తి మండలం

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ఇందిరానగర్ మధ్య పంట పొలాల మధ్య ఒక్కసారిగా వేల సంఖ్యలో నాటు కోళ్లు కనిపించడంతో ఎల్కతుర్తి మండలంలో వివాదాస్పద పరిస్థితులు తలెత్తాయి సుమారు వెయ్యి పైగా నాటు కోళ్లను గుర్తు తెలియని వ్యక్తులు పంట పొలాలు పత్తి చేనులో వదిలేసిన ఘటన స్థానికుల్లో భయాందోళన కలిగించింది. ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు కోళ్లను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు ఎవరైనా ఉచితంగా వదిలేశారా! అని భావించి కోళ్ల వేటకు పరుగులు పెట్టారు పిల్లలు పెద్దలు సంచులు పట్టుకొని పంట పొలాల్లో కోళ్లను పట్టుకునేందుకు హెూరాహెూరీగా పరుగులు తీశారు. కొందరు ఒక్కొక్కరు సంచుల్లో నింపుకొని ఇంటికి తీసుకెళ్లినట్లు తెలుస్తుంది అయితే ఈ ఘటనపై వైరస్ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి వ్యాధులు వ్యాప్తి చెందుతున్న ఈ సమయంలో ఇలా పెద్ద ఎత్తున నాటు కోళ్లను వదిలేయడం అనుమానస్పదంగా ఉంది ఆ కోళ్లకు ఏదైనా వైరస్ వచ్చి ఉండొచ్చని భయ పడుతున్నాము అని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోళ్లను ఎవరు, ఎందుకు వదిలేశారు ఎవరైనా వ్యాపారులు అమ్ముడుపోని కోళ్లను పారేసారా,లేదా దొంగ కోళ్ల రవాణా జరుగుతుండగా భయంతో వదిలేశారా, అన్న కోణాల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానికులు ఘటనపై పశు సంవర్ధక శాఖ అధికారులు విచారణ చేసి కోళ్ల ఆరోగ్యంపై నివేదిక ఇవ్వాలని కోరుతున్నారు. గ్రామంలో అయితే ఒక్కసారిగా నాటు కోళ్ల హంగామా హైలెట్ అయింది. ఎల్కతుర్తి పశు వైద్యురాలు దీపిక రెడ్డి ఇందిరా నగర్ వద్ద దొరికిన నాటు కోళ్లను ప్రజలు తీసుకెళ్లిన ఘటనలో మాట్లాడుతూ.. ఇంద్రనగర్ గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు నాటు కోళ్లను వదిలి వెళ్లారు అయితే ప్రజలు వీటిని తీసుకెళ్లారు తీసుకెళ్లిన ప్రజలు వాటిని వండి తినడం వల్ల వాటికి ఏమైనా వ్యాధులు వుంటే తిన్నవాళ్ళకు అనారోగ్య సమస్యలు వస్తాయని కొన్నికోళ్లను ల్యాబ్ కి పంపించాము. ల్యాబ్లో కోళ్లు ఆరోగ్యంగా ఉన్నాయని ఎటువంటి వైరస్ వ్యాధులు లేవు అని ల్యాబ్ వారు ధృవీకరించారు కావున ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కావద్దు అని వెటర్నటీ డాక్టర్ దీపికరెడ్డి తెలిపారు.

### ఎల్కతుర్తి ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ...

శనివారం ఉదయం దాదాపు 7 గంటల ప్రాంతంలో దాదాపు వెయ్యికి పైగా కోళ్లు ఎల్కతుర్తి పంట చేనులో ఎవరో గుర్తు తెలియని వదిలి వెళ్లారనేటువంటి విషయము తెలిసి ప్రజలు వాటిని తీసుకోవడానికి వెళ్లిన విషయంలో ముందుగా పోలీసులకి సమాచారం ఇవ్వాలి అని ఆ కోళ్లకు ఏదైనా జబ్బు ఉంటే వాటిని తినడం వల్ల అనారోగ్యము, ప్రాణహాని కలిగే అవకాశాలు ఉన్నందున ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు బాధ్యతగా స్థానిక పోలీసులకు తెలియజేయాలని హెచ్చరించారు అయితే ఈ సంఘటనలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని దర్యాప్తు జరుపున్నామని తెలిపారు.

## 69వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

పినపాక, నవంబర్ 8, జన సముద్రం న్యూస్.

**- కబడ్డీ పోటీల ప్రారంభోత్సవం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, డీఈఓ నాగలక్ష్మి.**






ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రీడాకారులకు సూచించారు. రాష్ట్రస్థాయి 69వ బాల బాలికల కబడ్డీ పోటీలు పినపాక మండలం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఇఓ నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పది జిల్లాల క్రీడాకారుల చేత గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గానికి రాష్ట్రస్థాయి క్రీడలు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, క్రీడా మంత్రులకు, జిల్లా కలెక్టర్ కు జిల్లా అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయం అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో సామర్థ్యాలను మెరుగుపరచుకుంటూ విజయ బావుటాను ఎగురవేయాలని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని నడిపించడానికి యువత క్రీడల్లో విస్తృతంగా పాల్గొనాలని సూచించారు. అండర్-17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడంలో క్రీడా అధికారుల కృషిని ఆయన ప్రశంసించారు. అథ్లెట్ల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతను కొనియాడారు. విద్యార్థులు క్రీడలలో విజయ బహుట ఎగరవేసి పాల్గొనేలా ప్రోత్సహించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామం రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల వేదిక కావడం గర్వంగా ఉందని క్రీడాకారులను అభినందించారు. అనంతరం కంది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంది సుబ్బారెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు వసతి, భోజన సౌకర్యం, దుస్తులు సైతం అందించినట్లు తెలిపారు. విద్యాబుద్ధులతో పాటు విద్యార్థులకు క్రీడలు సైతం అవసరం అన్నారు. అనంతరం డిఇఓ నాగలక్ష్మి మాట్లాడుతూ క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యాశాఖ పరంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాత్రిపూట సైతం పాఠశాలల్లో వసతి ఏర్పాటు చేయడమే కాక నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఏజెన్సీ ప్రాంతంలో జరగటం రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. అనంతరం ఎంఈఓ నాగయ్య, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీ ఓ వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ సానిటేషన్ పరంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ఎక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూస్తున్నామని, బయో టాయిలెట్లు సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీఐ వెంకటేశ్వరరావు నేతృత్వంలో పోలీస్ బందోబస్తు భారీగా ఏర్పాటు చేశారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా వీక్షకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. అనంతరం ఏ జి హెచ్ ఐలాపురం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. జిల్లా కలెక్టర్ టాస్ వేసి కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. మొదటిరోజు నాలుగు మ్యాచులు నిర్వహించినట్లుగా క్రీడల కార్యదర్శి నరేష్, పిడి వీరన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎస్ఐ సురేష్, స్థానిక గ్రామ పెద్దలు కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామస్తులు, వివిధ గ్రామాల నుండి వేలాది మంది యువత పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర ,

**తెలంగాణ రాష్ట్రంలోఅధికారంలోకి వచ్చేది బీసీ రాజ్యాధికార పార్టీ, అగ్రవర్ణాల నాయకుల రాజకీయ సమాధులు కడతాం, మహేష్ వర్మ**
**టీఆర్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు,**





జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 9:

బెల్లంపల్లి నియోజకవర్గంలోని వేమనపల్లి మండలంలో తెలంగాణ రాజ్యాధికారి పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తీన్మార్ మల్లన్న ఆదేశాలమేరకు మహేష్ వర్మ అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి రాంటెంకి శ్రీనివాస్, జిల్లా నాయకులు గ్రామ పర్యటనలు మొదలు పెట్టారు. అగ్రవర్ణాల రాజకీయ నాయకుల స్వార్థ రాజకీయాలకు ఇటీవలే ఆత్మహత్య చేసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఇంటి నుంచే ఈ చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మహేష్ వర్మ తెలిపారు. అగ్రవర్ణ రాజకీయ ఆధిపత్యానికి, వారి ఆగడాలకు బలి అవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, నాయకులకు ధైర్యం అందించేందుకు, అగ్రవర్ణ రాజకీయ నాయకుల రాజకీయ భవిష్యత్ కి రాజకీయ సమాధులు కడతామని మహేష్ వర్మ అన్నారు. వేమనపల్లి మండలంలోని 33 గ్రామాలు తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు, పడుగు బలహీన వర్గాల కోసమే తెలంగాణ రాజ్యాధికారి పార్టీ పనిచేస్తుందని, ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా పనిచేస్తుందని అన్నారు, మండలంలో ఉన్న స్థానిక ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రవర్ణాల నాయకులకు , పార్టీలకు భయపడేది లేదని స్పష్టం చేశారు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీన్మార్ మల్లన్న అధ్యక్షతన ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న వాటిని పరిష్కరించే దిశగా జిల్లాలో పనిచేస్తుందని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించే విధంగా పనిచేస్తానని అన్నారు, రానున్న రోజుల్లో ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ చేసి అగ్రవర్ణాల పార్టీలను ఓడ గొట్టి, బహుజనుల రాజ్యాధికారం సాధించే విధంగా తెలంగాణ రాజ్యాధికారి పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండి లతీఫ్, జిల్లా నాయకులు బండారు చిరంజీవి, దాస్యపు దీపక్, పడాల శివతేజ , తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 9:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కులనరేష్ మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు భీమారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు, తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిడపు రమేష్, ట్రాలీ యూనియన్ అధ్యక్షులు దాసరి సంపత్, జంగా పెల్లి రాజబాబు, పిట్టల లక్ష్మీనారాయణ, సెగ్గం మధుకర్, తోట శ్రీరాములు, మంచాల కృష్ణమూర్తి, శంకర్ గౌడ్, కామెర జనార్ధన్, మారం మధుకర్ పాల్గొన్నారు

## నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యం.. టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు



కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 8

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. శనివారం హిమంగూడలో మంత్రి శ్రీధర్ బాబు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం ఎమ్మెల్యే తో కలిసి తన అనుచరులతో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ముస్లిం మత పెద్ద ను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పాటుపడుతుందని. నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం నిర్వహించే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 8

మహబూబాబాద్ జిల్లా లో
ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరూ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగినది . ఈ సందర్భంగా కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామి రెడ్డి వెంకట్ రెడ్డి గారు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ .....మన వాకర్ అసోసియేషన్ ఆరోగ్య రక్షణకు ఇచ్చేటువంటి ప్రాధాన్యతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పై కూడా శ్రద్ధ కనబరచుచూ, స్టేడియంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ఈరోజు సభ్యులందరి సహకారంతో స్టేడియంలో నలువైపులా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగినది .ఎప్పటిలాగే ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.
ఇంకనూ ఈ కార్యక్రమంలో కోశాధికారి సోమ విష్ణువర్ధన్, మేడ వెంకటేశ్వర్లు, తోలం వెంకటేశ్వర్లు, బూర్ల ప్రభాకర్, శ్యామల శ్రీనివాస్ రెడ్డి, పొనుకోటి రామకృష్ణారావు, ఆకుల వెంకటేశ్వర్లు పెద్ది వెంకన్న పులి దామోదర్, అక్కి రాము, కదిరే ప్రభాకర్, మండవరాజు మల్లేష్,నేతుల వెంకన్న, కోతి రాజు, సంద వెంకన్న,ఆవు నూరి రవి, కొంపెల్లి బిక్షం, వట్టం శంకర్ ,నరేష్ రెడ్డి, బద్రు నాయక్, నేరెళ్ల రాజు ,వాసం లక్ష్మయ్య ,వాసం నాగేశ్వరరావు , చిన్నారి విద్యార్థులు యువకులు పాల్గొన్నారు...

## క్రీడాకారులతో కలసి కేక్ కట్ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల నవంబర్ 08 జన సముద్రం జిల్లా ప్రతినిధి






జగిత్యాల పట్టణ గీతా విద్యాలయం మైదానం లో తెలంగాణ రాష్ట్ర మహిళల ఇంటర్ డిస్టిక్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ 2025-26 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా క్రీడాకారులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఇండియన్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శోభన్ బాబు,జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్,%ఎంశీ% రవి బాబు,రాజ్ కుమార్,పురుషోత్తం అశోక్ రావు , శరత్ రావు, వేణు గోపాల్ మోహన్ వెంకటేష్ యం ఏ ఆరిఫ్ కొలగని సత్యం తిరుమలయ్య దుమాల రాజ్ కుమార్ కోటేశ్వర రావు బిక్షపతి శ్రీనివాస్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో మధిర ఆర్యవైశ్య విలేకరులకు ఘన సన్మానం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబర్ 08,**

అంగరంగవైభంగా ఆర్యవైశ్య జర్నలిస్టులకు జరిగిన ఘన సన్మానంసన్మానం పొందిన ఆర్యవైశ్య జర్నలిస్టులు మధిరప్రధాన ప్రెస్ క్లబ్ కోశాధికారి పల్ల పోతు ప్రసాదరావు, ప్రచార కార్యదర్శి వేముల నవీన్ కుమార్ లకు అభినందనలు తెలియజేసిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సికింద్రాబాద్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు కాకగూడ సికింద్రాబాద్ నందు తెలంగాణ స్టేట్స్ ఆర్యవైశ్య విలేకరులను, యూట్యూబ్, సోషల్ మీడియా ప్లాట్ఫారం యూట్యూబ్, యాప్ ఆధారిత న్యూస్ డైలీలలో పాత్రికేయులుగా కృషి చేస్తున్న జర్నలిస్టులకు,వీడియో షూట్, వీడియో ఎడిటింగ్ అందరిని ఘనంగా సన్మానించారు.





ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ళ రామకృష్ణ గారు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు గారు,మధిర ఆర్యవైశ్యులలో వుదయం స్టాఫ్ రిపోర్టర్ పల్లపోతు ప్రసాదరావు, తెలుగు ప్రభ స్టాఫ్ రిపోర్టర్ వేముల నవీన్ కుమార్ లను ఘనంగా సన్మానించారు.

మధిర ఆర్యవైశ్య జర్నలిస్టులకు సన్మాన గ్రహీతలకు మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అభినందనలు

హైదరాబాదులో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సన్మానం పొందిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు, ప్రచార కార్యదర్శి వేముల నవీన్ కుమార్ గార్లను మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి, చేకూరి వినోద్ మరియు ప్రధాన ప్రెస్ క్లబ్ కమిటీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# దొరల పాలనని బద్దలు కొట్టి-ప్రజా పాలనని ఏర్పారచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

## జన్నారం పట్టణ కేద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 08జన్నారం:-**

జన్నారం మండల కేంద్రంలో నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని జరుపుకోవడం జరిగింది.

-ఈ సందర్బంగా మండల అధ్యక్షులు ముజఫర్ అలీ, మాణిక్యం మాట్లాడుతూ , తెలంగాణ లోని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందిస్తూ ఆర్థిక,విద్య, వైద్య, పరంగా ప్రజలకు ఫలాలు అందించాలన్న లక్ష్యంతో చెప్పినవి చెప్పినట్టుగా కొత్త -రేషన్ కార్డ్స్,సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత కరెంటు, ఉచిత బస్సు, రైతు రుణ మాఫీ, 500గ్యాస్ సబ్సిడీ, 10 లక్షల ఆరోగ్య శ్రీ, రైతు భరోసా పథకాలు అమలు చేసిన తెలంగాణ





తొలి ముఖ్యమంత్రి గా నిలిచారు అన్నారు. - విద్యార్థుల భవిశ్వత్ కోసం అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తూ,అన్ని ప్రభుత్వ పాఠశాలని ప్రయివేట్ పాఠశాలకి ధీటుగా అభివృద్ధి చేస్తూ, నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు చేపట్టి విద్య రంగంలోనే తెలంగాణ కొత్త చరిత్ర సృష్టించి దేశంలోనే తెలంగాణ ని మాదిరికరంగా నిలబెడుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు అంటూ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో ఏ ఎం సి చైర్మన్ లక్ష్మి నారాయణ,మాజీ ఎం పి పి మచ్చా శంకరయ్య, సైయ్యద్ ఇస్సాకు, ఎస్ సి సెల్ అధ్యక్షులు మామిడిపెల్లి ఇందయ్యా, పట్టణ అధ్యక్షులు దూమల్ల రమేష్,ఏ ఎం సి డైరెక్టర్ యెల్ల లావణ్య,దాముక కరుణాకర్, గంగాధర్, ముత్యం సతీష్,గాజుల సత్తయ్య, పులిశెట్టి నాగేష్,ప్రవీణ్, అజార్,షాకీర్, రాకేష్ కాస్తూరి బూమన్న, రాజమల్లు గౌడ్, సుధాకర్ నాయక్, జాడి రాజేశ్వర్, ఈర్నాలా గంగన్న,

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన చింతల బయ్యారం యువకులు.

**పినపాక, నవంబర్ 8, జనసముద్రం న్యూస్.**

పినపాక మండలం, పాత రెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని చింతల బయ్యారం గ్రామానికి చెందిన ముత్తేబోయిన రమణ, భర్త వెంకటేశ్వర్లు అనే మహిళకు ఇటీవల చేతికి గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న గ్రామ యువకులు స్పందించి ఆర్థిక సహాయం అందించారు.శనివారం



యువకులు రమణ కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం, రూ.11,500 నగదును అందజేశారు. కుటుంబానికి ఎటువంటి ఆపద వచ్చినా తమవంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పొనగంటి కిషోర్, మునిగల సంతోష్, తోట ప్రశాంత్, జింక నాగరాజు, గుమ్మల సాయి, కొప్పుల లక్ష్మణ్, పొనగంటి సాంబశివరావు, సురేష్, విష్ణు, శరత్, తిరుపతి సాయి, కళ్యాణ్, పొనగంటి సాయి, వల్లి శివ, బంగారం, పొనగంటి పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి శిక్షణకు11మంది ఎంపిక జిల్లా కలెక్టర్

**జనసముద్రం న్యూస్ నవంబర్: 08 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్లో శనివారం ఉదయం 10 గంటలకు S-20 గదిలో ఒరియెంటేషన్ ఎంపిక పరీక్ష నిర్వహించారు డ్రాయింగ్ టెస్ట్ మీ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఆధారంగా మూడు నెలల రెసిడెన్షియల్ మల్టీపర్పస్ అసిస్టెంట్ ఫర్నిచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్స్టాలేషన్ కోర్సుకు అభ్యర్థులను ఎంపిక చేశారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ యువత ఈ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని నైపుణ్యంతో ముందుకు సాగాలని సూచించారు రాజమండ్రిలో సోమవారం ప్రారంభమయ్యే ఈ శిక్షణ కోసం మొత్తం11మంది అభ్యర్థులు ఎంపికయ్యారు శిక్షణ పొందనున్న వారికి



కల్పించే సదుపాయాలు ప్రతి అభ్యర్థికి 5,000వే రూలు రిజిస్ట్రేషన్ ఫీజు ను జిల్లా యంత్రాంగం భరిస్తుంది

వసతి భోజనం పూర్తిగా ఉచితంగా కల్పించబడుతుంది

శిక్షణ పూర్తయ్యిన తర్వాత 15,000/- వే లు నెల వేతనంతో 6 నెలల అప్రెంటిస్షిప్ అవకాశం ఉంటుంది అనంతరం100% ప్లేస్మెంట్ అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు

%చీూ×-ఖీఖీూజ% ఆధ్వర్యంలో జరిగిన మొదటి విడతలో 8 మంది శిక్షణ పూర్తి చేసి ప్రస్తుతం అప్రెంటిస్షిప్లో ఉన్నారు రెండవ విడతలో19మంది అభ్యర్థులు ఇప్పటికే ఎంపికయ్యారు

జిల్లా యువత ఈ శిక్షణ అవకాశాన్ని ఉత్సాహంగా వినియోగించుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో వెంకయ్య ఏపీఎం సైదేశ్ ఈడియం దిలీప్ నందు ర్యాంపు కోఆర్డినేటర్స్ జేఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా ఎన్నికైన TSUTF మధిర మండల కమిటీ

2025-26 వ, సంవత్సరానికి గాను టీవీయం పాఠశాలలో ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ. వినోద్ రావు ఆధ్వర్యంలో జరిగిన మండల మహాసభలో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన మండల ఆఫీస్ బేరర్స్ అధ్యక్షులు- బండారు నాగరాజుప్రధాన కార్యదర్శి- ఇర్రి వీరయ్య ఉపాధ్యక్షులు-షేక్ ఇబ్రహీం కాజా సునీత కోశాధికారి బైర్ల చెన్నయ్యకార్యదర్శులుజిబిఎంఎస్ రాణి షేక్ లాల్ అహ్మద్ ఊట్ల కొండలరావు మల్లా రాజు పఠాన్ బాజీఖాన్లంక నాగేశ్వరరావు బొబ్బిళ్ళ





పాటి రమేష్ బాబు దోరెడ్ల కవిత నిమ్మగడ్డ గోపీచంద్గడ్డం విజయలక్ష్మి ఆడిటర్పెంటి రాంబాబుప్రత్యేక ఆహ్వానితులు డి. మహేంద్ర కుమార్చేడే రాణి కె. ఆదాము ఎన్నికల అధికారులుగా జిల్లా కార్యదర్శులు అనుమోలు కోటేశ్వరరావు, జి.రామ కృష్ణ వ్యవహరించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన స్కూల్ కాంప్లెక్స్ శాఖలులి?? టీ వీ యం కన్వీనర్: న్ స్వప్న కో కన్వీనర్స్: టి స్వాతి డి. శివాజీ సిరిపురం కన్వీనర్: కె శోభారాణి కో కన్వీనర్స్: పిట్టల రాము చిలక ఆనంద్ సునీల్ కుమార్ మధిర కన్వీనర్ :కమర్తపు వెంకటేశ్వర్లు కో కన్వీనర్స్ జి భూలక్ష్మి పోతినేని రాజేష్ మాటూరు కన్వీనర్ ఎస్ కృష్ణ ఆంజనేయులు కో కన్వీనర్స్కె. సుజాతఎన్. శిరీష వాణి

# జర్నలిస్టు శ్రీకాంత్ గుప్త కు ఘన సన్మానం

**కందుకూర్ న్యూస్ (జనసముద్రం)నవంబర్ 8 రంగారెడ్డి**

కందుకూర్ మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్ గుప్తా గత కొన్ని సంవత్సరాలుగా జనసముద్రం దినపత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు హైదరాబాదులో శ్రీకాంత్ గుప్తా కు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో శ్రీకాంత్ గుప్తా కృషి ఎనలేని గని అన్నారు.





# కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం నిర్వహించే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 8**

మహబూబాబాద్ జిల్లా లో



ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరూ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగినది . ఈ సందర్భంగా కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామి రెడ్డి వెంకట్ రెడ్డి గారు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ .....మన వాకర్ అసోసియేషన్ ఆరోగ్య రక్షణకు ఇచ్చేటువంటి ప్రాధాన్యతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పై కూడా శ్రద్ధ కనబరచుచూ, స్టేడియంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ఈరోజు సభ్యులందరి సహకారంతో స్టేడియంలో నలువైపులా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగినది .ఎప్పటిలాగే ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

ఇంకనూ ఈ కార్యక్రమంలో కోశాధికారి సోమ విష్ణువర్ధన్, మేడ వెంకటేశ్వర్లు, తోలం వెంకటేశ్వర్లు, బూర్ల ప్రభాకర్, శ్యామల శ్రీనివాస్ రెడ్డి, పొనుకోటి రామకృష్ణారావు, ఆకుల వెంకటేశ్వర్లు పెద్ది వెంకన్న పులి దామోదర్, అక్కి రాము, కదిరే ప్రభాకర్, మండవరాజు మల్లేష్,నేతుల వెంకన్న, కోతి రాజు, సంద వెంకన్న,ఆవు నూరి రవి, కొంపెల్లి బిక్షం, వట్టం శంకర్ ,నరేష్ రెడ్డి, బద్రు నాయక్, నేరెళ్ల రాజు ,వాసం లక్ష్మయ్య ,వాసం నాగేశ్వరరావు , చిన్నారి విద్యార్థులు యువకులు పాల్గొన్నారు...

# భూక్య అనిత న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక

**మహబూబాబాద్ జిల్లా భజన సముద్రం న్యూస్ నవంబర్ 8**

మహబూబాబాద్ జిల్లా

న్యాయశాఖ ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో సంఘం నందు ఖాళీగా ఉన్న ప్రధాన కార్యదర్శి పదవి ఏకగ్రీవంగా న్యాయశాఖ ఉద్యోగులు సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది అనిత తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు వీరి ఎన్నికపట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసినారు ఈ సమావేశానికి టీఎస్



సీపీఎస్సీ రాష్ట్ర కార్యదర్శి ముబిన్ అహ్మద్ సభకు అధ్యక్షత వహించగా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ కోశాధికారి వీరు నాయక్ అసోసియేట్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పూసా శ్రీనివాస్ ఉపాధ్యక్షులు టి కే స్వరూప రాణి గడ్డం శివకుమార్ ఈసీ రవీందర్ కళ్యాణ్ ముక్కర మల్లయ్య ఖాజామైనుద్దీన్ వెంకట్ రాజేందర్ నాలుగో తరగతి ఉద్యోగులు అబ్దుల్ సత్తార్ ప్రదీప్ సాయి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు ఈనెల 25న జరిగే దేశవ్యాప్త సిపిఎస్ ఉద్యోగుల సభకు విజయవంతం చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ వరకు పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని పెన్షన్ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తర్వాత పొందే గౌరవ వేతనము అదే ఉద్యోగులకు బతుకు భరోసాని దేశవ్యాప్త సిపిఎస్ సమావేశానికి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ సీపీ ఎస్ ఈ యు రాష్ట్ర కార్యదర్శిముబిన్ అహ్మద్ పిలుపునిచ్చారు

# 11న జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ ఎంపిక పోటీలు

## జిల్లా రోప్ స్కిప్పింగ్ ఇంచార్జి భరత్ కుమార్

**జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ నవంబర్ 08**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలను ఈనెల 10 సోమవారం రోజున అకడమిక్ హైట్స్ స్కూల్ కొత్తపల్లి నందు అండర్ 10, 12, 14, 17, సీనియర్, మాస్టర్ వయస్సు గల బాలబాలికలకు జిల్లాస్థాయి ఎంపికకు పోటీలను నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ఇంచార్జి భరత్ కుమార్ తెలిపారు. ఆసక్తి గలవారు 8106393871 నెంబర్లో సంప్రదించాలని ఆయన కోరారు.



# 41ఎ సి.ఆర్.పి.సి. నోటీస్ పై కరీంనగర్ సి.పి అవగాహన కల్పించాలి.







## ప్రతి పోలీస్ స్టేషన్ లో 41ఎ నోటీస్ బోర్డును అమలుపరచాలి.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 8 నవంబర్**

భారత రాజ్యాంగం రూపొందించిన చట్టాలను క్షేత్రస్థాయిలో అమలుపరిచేలా కరీంనగర్ సిపి గౌస్ అలం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం.రాజయ్య "డిమాండ్" చేశారు.

కారణం లేకుండా ఏ భారతీయ పౌరున్ని అరెస్టు చేయకూడదని ఇటీవలనే సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన విషయం విధితమే.

41ఎ సి.ఆర్.పి.సి (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్) నోటీస్ లేకుండా ఏ వ్యక్తిని కస్టడీ లోకి తీసుకోవద్దని ప్రజలలో ఈ విషయంపై అవగాహన కల్పించాలని కోరారు.

అక్కడక్కడ కొందరు పోలీసులు అత్యుత్సాహం కనబరచడం గమనార్హం.

హుజురాబాద్ నియోజకవర్గంలో గల కొందరు పోలీసులు 41 ఎ నోటీసులు ఇచ్చిన దాఖలాలు లేవు.

చట్టం ఏ ఒక్కరికి చట్టం కాదని, చట్టం ముందు అందరూ సమానమే అని గుర్తు చేశారు.

హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక తదితర మండలాలలోని పోలీస్ స్టేషన్ లలో

అత్యుత్సాహం కనబరచిన కొందరు పోలీసులపై తెలంగాణ డి.జి.పి. కి ఫిర్యాదు చేయనున్నట్లు మరియు తెలంగాణ హైకోర్టు లో రిట్ పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం.రాజయ్య తెలిపారు.

# హ్యాపీ బర్త్ డే టూ యూ విజ్జన్న..

## వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు..

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 08**



పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలను హైదరాబాదులో శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాదులో పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు 59వ జన్మదినం పురస్కరించుకొని రాజేందర్ రావ్ ప్రత్యేకంగా 59 కిలోల కేకు తెప్పించి పుట్టినరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ రమణరావు చేత కేక్ కట్ చేయించి ఎమ్మెల్యేకు రాజేందర్రావు శాలువా పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు విజయ రమణారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పేదల పక్షపాతిగా వ్యవహరిస్తూ ప్రజల సేవలో తరిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నీతిగా నిజాయితీగా స్వచ్ఛందంగా పేదలకు అండగా నిలుస్తూ అత్యుత్తమ ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని తెలిపారు. పెద్దపెల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా మాడల్ గా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పెద్దపెల్లి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయురారోగ్యాలతో విలసిల్లుతూ పెద్దపెల్లి ప్రజలకు సేవలందిస్తూ మరింత మంచి పేరు తెచ్చుకోవాలని రాజేంద్ర రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గంట శ్రీనివాస్, ఆకుల నరసన్న, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, బట్టు వరప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డిండి బిఆర్ఎస్ నాయకులు

**జనసముద్రం న్యూస్ నవంబర్ 08: డిండి :-**





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపును కాంక్షిస్తూ నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తో కలిసి బిఆర్ఎస్ డిండి మండలాధ్యక్షుడు రాజనేని వెంకటేశ్వరరావు శనివారం బోరబండ డివిజన్లో డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని,బిఆర్ఎస్ పాలనలో మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని,ఈ ఉపఎన్నికలో సునీత గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిండి పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, నాయకులు మల్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,వెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిజిగిరి షరీఫ్ దర్గాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**జనసముద్రం న్యూస్ జమ్మికుంట నవంబర్ 08**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తోఫిక్ హుస్సేన్ సేవాదళ్ మండల అధ్యక్షుడు రాచపల్లి రాజ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు.జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ దర్గాలో శనివారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న సదానందం, జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్, మండల ప్రెసిడెంట్ వీరమేని పరుశురాం, జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పూజారి రేణుక శివకుమార్ ,కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు స్వప్న , జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి ,పర్లపెల్లి నాగరాజ్ ,పాతకాల ప్రవీణ్ ,రాచపల్లి సాగర్, నవీన్ ,జగన్, మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న చలి తీవ్రత

## రోజు రోజుకు వాతావరణంలో పెను మార్పులు



**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 8 నవంబర్**

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట మరియు ఆవాస ప్రాంతాలలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతుంది. వృద్ధుల బాధ వర్ణనాతీతంగా మారింది.చిన్నపిల్లలు, యువకులు చలిమంటతో సర్దుకుంటున్నారు.మోంథా తుఫాన్ తర్వాత హటాత్తుగా వాతావరణం చల్లబడడం గమనార్హం. రానున్న మూడు రోజులలో వర్షాలు కురిసే ప్రభావం కూడా మెండుగా ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. అత్యవసరమైతేనే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు రావద్దని అధికారులు పదేపదే చెబుతున్న విషయం విధితమే.

ఆకాశంలో పెను మార్పులు రావడంతో భారీ వర్షాలు కురుస్తాయనే ఆందోళనలో రైతన్నలు దైలమాలకు గురవుతున్నారు.చేతికి వచ్చిన పంట చేజారి పోతుందనే ఆవేదనలో రైతన్నలు ఉన్నట్లు సమాచారం.

## యంగ్ ఇండియా స్కూల్ భూ బాధితులు అధైర్య పడవద్దు : తహసిల్దార్ జి గోపాలకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ సంకీర్త్

**పినపాక, నవంబర్ 8,జనసముద్రం న్యూస్.**

పినపాక మండలంలోని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొరకు తోగూడం పంచాయతీ,గోపాలరావుపేట గ్రామంలో సర్వే నెంబర్ 128 లో 25 ఎకరాలు ,సర్వే నెంబర్ 512/1లో ఐదు ఎకరాలు మొత్తం 30 ఎకరాల భూమిని సేకరించినట్లు తోగ్గూడెం లో ఏర్పాటుచేసిన గ్రామసభలో అధికారులు తెలిపారు. భూ బాధితులతో మాట్లాడుతూ మొత్తం 30 మంది బాధితులు ఉన్నారని ఎవరు కూడా అధైర్య పడద్దని ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో అర్హతను బట్టి బాధితులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని. అలాగే బాధితులకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ స్కీములు కావాలనుకునే వారికి గొర్రెల పెంపకం కౌజు పిట్టల పెంపకం మేకలు గేదలు కోళ్ల పెంపకం వంటి ప్రభుత్వ స్కీములకు అవకాశం కల్పిస్తామని అన్నారు. అలాగే పినపాకలో ఉన్నటువంటి ఏకైక క్రీడా ప్రాంగణం గోపాలరావుపేట క్రికెట్ గ్రౌండ్ ని ఆట స్థలంగానే కాక నాలుగు గ్రామాల రైతులకు దాన్యం కొనుగోలు కేంద్రంగా ఉపయోగపడుతున్నందువలన ఈ మైదానాన్ని శాశ్వతంగా ఉండేటట్లు కలెక్టర్ కి ప్రతిపాదన పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సంధ్యారాణి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మూర్ఛ వ్యాధితో యువకుని మృతి

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 9,**



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం గంగిపల్లీ గ్రామానికి చెందిన అంబల్ల రవీందర్ (36)(అవివాహితుడు)మూర్చవ్యాధితో 5సంవత్సరాల నుండి బాధపడుతున్నాడు.6 నవంబర్ 2025 న పశువుల గడ్డి కోసం కొడవలి తీస్కొని వెళ్లి తిరిగి రాలేదు.అతని కోసం కుటుంబ సభ్యులు వెతుకుతుండగా ఎనిమిదవ తేదీ నవంబర్ 2025 శనివారం రోజున ఉదయం 11 గంటలకు తమ పొలం సమీపంలో ని బీడు భూమిలో రవీందర్ శవం కనబడింది. మృతుడు తేదీ ఆరో తారీకు నవంబర్ 2025 రోజున పశువుల గడ్డి కొరకు వెళ్లి ఆ రోజు మధ్యాహ్నం 1:30 గంటలకు మూర్చ వ్యాధి వచ్చి అక్కడే చనిపోయినాడు అని మృతుని అన్న అంబాల నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జైపూర్ ఏఎస్ఐ బాలయ్య గారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు ,

# శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న బిజెపి నాయకులు



**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి నవంబర్ 8**

ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బి వై నగర్లో శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు చిరు సన్మానం చేశారు

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్ మరియు శేఖర్ రమేష్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

**జనసముద్రం న్యూస్ నవంబర్ 08: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం దేవత్పల్లి తండాకు చెందిన రామావత్ మణిపాల్ ఇటివల తన సొంత పొలంలో వ్యవసాయ బోర్ ఆన్ చేయడానికి వెళ్లి కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. విషయం తెలుసుకున్నదేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ శనివారం దేవత్పల్లి తండా చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాఘవ చారి,మాజీ ఎంపీటీసీ సరియా, లచ్చిరం,దేవేందర్,బొడ్కె మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

జనసముద్రం
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదివారం,నవంబర్,09.2025

# భక్తి శ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిలతైలా అభిషేక పూజలు

## శ్రీ విశ్వవసు సంవత్సరం కార్తిక మాసం కృష్ణ పక్షంచవితి

**జనసముద్రం న్యూస్ 8 నవంబర్ బిజినపల్లి మండలం**



బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే తిలతైలా అభిషేకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి కార్తీక సంకటహర చవితి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలోభక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు.భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉంటుందన్నారు.ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు, కార్తిక దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. సంఘటహర చతుర్థి సందర్భంగా మహాగణపతి స్వామి వారికి ప్రత్యేకంగా విశేష ద్రవ్య అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# కోదండ రాముని దర్శించుకున్న మాజీ మంత్రి రామచంద్రయ్య





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 8:**
దేవదాయ శాఖ మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్సీ టిడిపి సీనియర్ నాయకులు సి.రామచంద్రయ్య శనివారం స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. రామచంద్రయ్య ఆయన కుటుంబ సభ్యులకు ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు మాజీ రాష్ట్రడైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, మామిళ్ళ ఈశ్వర య్య స్వాగతం పలకడం జరిగింది.
రామచంద్రయ్య సోదరుడు మహేంద్ర మనవరాలుకి పుట్టు వెంట్రుకలు శ్రీ కోదండ రాముని సన్నిధిలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రికి టిటిడి అధికారులుఅర్చకులు స్వాగతం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంగ పేరూరు కృష్ణారెడ్డి, రేవెళ్ల ముని శంకర్ మఠం రాజు బొబ్బిలి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దొరికిన ఆభరణములను పోలీస్ స్టేషన్ లో అప్పగించిన యువకులు.

## యువకుల నిజాయితిని అభినందించిన జమ్మికుంట (టౌన్) సి.ఐ.



**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 8 నవంబర్**
తేదీ: 8- 11- 2025 శనివారం రోజున మాచనపల్లి గ్రామానికి చెందిన కనవేన తిరుపతి తండ్రి: రాజమల్లు వయసు: 32 మరియు కనవేన ప్రశాంత్ తండ్రి: కొమురయ్య వయసు 27 సంవత్సరాలు అను ఇద్దరు వ్యక్తులు వారి యొక్క పనిమీద జమ్మికుంటలోని కాకతీయ డిజి స్కూల్ వద్ద వెళుతూ ఉండగా అక్కడ వారికి పుస్తెలతాడు కనిపించగా దానిని తీసుకొని జమ్మికుంట (టౌన్) పోలీస్ స్టేషన్ లో అప్పగించినారు.
దీనిపై జమ్మికుంట (టౌన్) ఇన్ స్పెక్టర్ ఎస్. రామకృష్ణ విచారించి ఆ పుస్తెలతాడు మల్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల స్రవంతి భర్త: మహేష్ వయసు 25 సంవత్సరాలు అను ఆమెది అని తెలుసుకొని వారిని పిలిపించి ఆ పుస్తెలతాడును ఆమెకి అప్పగించనైనది.
మాచనపల్లి గ్రామానికి చెందిన కనవేన తిరుపతి మరియు కనవేన ప్రశాంత్ లను బాధ్యతగా వ్యవహరించి పోలీస్ స్టేషన్ లో పుస్తెలతాడుని అప్పగించినందుకు జమ్మికుంట (టౌన్) ఇన్స్పెక్టర్ ఎస్. రామకృష్ణ అభినందించడం జరిగింది.

# రాజన్నపేటలో సీఎం పుట్టినరోజున వేడుకలు






**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 8 )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు పేద ప్రజలకు అండగా ఉండే ఇలాంటి నాయకులకు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దేవుణ్ణి వేడుకున్నారు ప్రజల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల మన్ననాలతో ముందుకు సాగుతుందని అన్నారు రాజన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతా ఒక దాటిపై ఉండి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోయే అంశాలలో పాటుపడుతున్నారు

# స్వాములకు అన్నదానం చేసిన మల్రెడ్డి నరసింహారెడ్డి.



**దామరచర్ల మండలం.నవంబర్ 8.(జనసముద్రం న్యూస్):**
అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న అని ఈ కార్తీకమాసములో స్వాములకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మల్రెడ్డి నరసింహారెడ్డి అన్నారు,మండలకేంద్రంలోనికోదండరామాలయంలో స్వాములకు 18వ రోజున అన్నప్రసాదాలు అందించి అనంతరం రాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొని ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి దీవెనలతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి సుఖ సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో శెట్టిపల్లి పరమేష్,గుంజదుర్గారావు,నాగరాజుయాదవ్,చందు, అయోధ్య రామిరెడ్డి, బారెడ్డి గోవింద్ రెడ్డి,స్వాములు తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బాలా త్రిపుర సుందరి అమ్మవారి కి ప్రత్యేక పూజలు.

## ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర అభివృద్ధిని కోరుతూ శంకరమఠంలో రామా వజ్జల ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 8**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ విజయ పరంపర తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భద్రాచలం శ్రీ శృంగేరి మహాసంస్థానం లో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి కి గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల.రవికుమార్శర్మప్రత్యేకపూజలునిర్వహించారు.
సీఎం శ్రీరేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, రాజకీయాలలో సీఎం రేవంత్ గతంలో వలె తన విజయపరంపర కొనసాగించే విధంగా బాలా త్రిపుర సుందరి అమ్మవారు శుభాశీస్సులు అందించాలని రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ అమ్మవారిని ప్రార్థించారు

# పౌర హక్కుల సంఘం నేత జ్ఞాపకాలు

**జనసముద్రం (నవంబర్ 8)**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా పౌర హక్కుల రాష్ట్ర నాయకుడు జాపా లక్ష్మారెడ్డి 1986 నవంబర్ 7వ తేదీ తెల్లవారుజామున కరీంనగర్ జిల్లా అల్గునూరు గ్రామంలో తన ఇంట్లో నిద్రపోతున్న జాపా లక్ష్మారెడ్డిని పోలీసులు బయటికి పిలిచి కాల్చి చంపారు చంపిన వారిని పోలీసులుగా ఆయన కుటుంబ సభ్యులు గుర్తు పట్టారు జాపా లక్ష్మారెడ్డిని కాల్చి చంపేనాటికి ఆయనకు 65 సంవత్సరాలు గుబురు మీసాలు, మాసిన గడ్డం, ముడతలు పడి కమిలిపోయిన తెలంగాణా రైతు ముఖం లక్ష్మారెడ్డిది కరీంనగర్లో అందరికీ చిరపరిచితుడు అందరికీ ఆప్తుడు ఆత్మయుడు జాపా లక్ష్మారెడ్డి ప్రస్తుతం కరీనంగర్ పట్టణంలో కలిసిపోయిన అల్గునూరు గ్రామంలో వ్యవసాయం చేసేవారు పాతికేళ్ళ వయసులోనే తెలంగాణ పోరాటంలో పాల్గొని కొరియర్గా పనిచేశారు తెలంగాణ సాయుధ పోరాట కాలం నుండి ప్రజాస్వామిక ఉద్యమాలతో ఆయనకు సంబంధం ఉంది కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యవర్గంలో 1950 నుంచి 1959 వరకు వున్నారు అల్గునూరు గ్రామానికి సర్పంచ్ ఎన్నికై పదిహేను సంవత్సరాలు ఆ పదవిలో కొనసాగారు పోరు తెలంగాణలో వామపక్ష ప్రజాస్వామిక ఉద్యమాలలో నాలుగు దశాబ్దాలు పాటు క్రియాశీలక పాత్ర నిర్వహించారు కరెంటు సమస్యలపై, నీటి సమస్యలపై ప్రజలను కదిలించి ఉద్యమం నడిపారు 1970 దశకం మొదటి భాగంలో రాష్ట్రంలో ఎన్ కౌంటర్ హత్యలు ప్రారంభం అయినప్పుడు వాటిని నిరసించిన కొద్దిమందిలో జాపా లక్ష్మారెడ్డి ఒకరు 1974 సంవత్సరం నుండి పౌరహక్కుల సంఘం కార్యవర్గ సభ్యులుగా కొనసాగారు ఆయన పౌరహక్కుల ఉద్యమ నిర్మాతల్లోఒకరు
1978లో కరీంనగర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలను ప్రభుత్వం కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించింది పోలీసులకు మితిమీరిన అధికారాలు కట్టబెట్టింది ఆ సమయంలో ఆ జిల్లాలో పౌరహక్కుల ఉద్యమాన్ని నిర్మించే బాధ్యతను స్వీకరించారు లక్ష్మారెడ్డి ప్రోద్భలంతో ఎందరో యువ న్యాయవాదులు, అధ్యాపకులు పౌరహక్కుల ఉద్యమంలో చేరారు పౌరహక్కుల కార్యకర్తలు దాడులకు, అరెస్టులకు, ఆఖరికి హత్యలకు గురికావడాన్ని కూడా ఆయన కళ్ళారా చూశారు నిర్బంధానికి భయపడి కొందరు సంస్థకు దూరంగా వున్నా ఆయన ధైర్యంగా నిలబడ్డారు. ఎన్ కౌంటర్లపై నిజ నిర్ధారణకు వెళ్ళకుండా పోలీసులు అడ్డుపడ్డా, నిజాలు చెప్పకుండా ప్రజలను బెదిరించినా, ప్రజలు లక్ష్మారెడ్డితో నిజాలు చెప్పేందుకు భయపడేవారు కాదు లక్ష్మారెడ్డి ఎంతటి నిర్బంధంలోనైనా పోలీసులు అక్రమంగా నిర్భందించిన వారి ప్రాణాలు కాపాడటం కోసం వారి వివరాలను వెంటనే పత్రికలలో బహిర్గతపరిచేవారు
నిజాం వ్యతిరేక పోరాటంలో రజాకార్లు, తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములు కూడా చేయని పనిని తెలుగు దేశం ప్రభుత్వం డి.ఎస్.పి హత్య సాకుతో నాలుగు దశాబ్దాల స్వాతంత్ర భారతదేశ పాలనలో లక్ష్మారెడ్డిని 7 నవంబర్ 1986న పోలీసులతో కాల్చి చంపించింది.



జాపాలక్ష్మా రెడ్డి
అమరత్వం.07-11-1986

# మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన

## పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాదరావు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, వెల్దుర్తి, నవంబర్ 8**
పల్నాడు జిల్లా కలెక్టర్ ది.09-09-2025 న కుక్కమూడి ప్రసాద్ రావును పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఎంపిక చేసి ఆర్డర్ కాపీ అందజేశారు.
ఈ సందర్భంగా 8.11.2025 అనగా శనివారం మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డిని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమైన వెల్దుర్తి లోని మాచర్ల శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయం నందు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పల్నాడు జిల్లా కలెక్టర్ ఎంపిక చేసిన ఆర్డర్ కాపీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుక్కమూడి ప్రసాదరావును అభినందించి ఎస్సీ, ఎస్టీలకు మంచి సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని ఎమ్మెల్యే అన్నారు.
ఈ సందర్భంగా కుక్కమూడి ప్రసాదరావు మాట్లాడుతూ... ఈ పదవి నాకు రావడానికి కృషిచేసిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి, పల్నాడు జిల్లా కలెక్టర్, పల్నాడు జిల్లా డిఆర్ఓ కు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని, ఈ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని, గత 18 సంవత్సరములుగా ఎస్సీ,ఎస్టీ సమస్యల పై సమాజంలో పనిచేసిన అనుభవం ఉందని, ఈ పదవి నాపై మరింత బాధ్యతను పెంచిందని, నాకు ఇచ్చిన ఈ పదవికి నా వంతు న్యాయం చేస్తానని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల శక్తి వంచన లేకుండా పనిచేస్తూ వారి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.
అనంతరం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మల్లేశ్వరి మధు యాదవ్ లను కలిసి ధన్యవాదాలు తెలిపారు. వారు ప్రసాదరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముటుకూరు ఎస్సీ నాయకులు మాచర్ల యోహాను,మాచర్ల చిన ఆంధ్రయ్య
(బూత్ ఇంచార్జ్),
కుక్కమూడి మరియదాసు, ముటుకూరు జడ్పీ హైస్కూల్ ఛైర్మన్ మాచర్ల ఇశ్రాయేలు, కుక్కమూడి ఏసోబు, కుక్కమూడి ప్రదీప్ కుమార్, కుక్కమూడి మనోజ్ కుమార్, మాచర్ల లూకయ్య, ప్రజా సంఘాల నాయకులు, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, రజక వృత్తిదారుల సంఘం డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# స.హ.చట్టం కార్యకర్త సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ ఫిర్యాదు పై స్పందించిన అధికారులు

## రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై ఏర్పడిన రోడ్డు గుంతలను పూడ్చారు

**జనసముద్రం న్యూస్ : నవంబర్ 8**
**( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
పెద్దపల్లి జిల్లా కేంద్రానికి 1 కిలోమీటర్ దూరంలో గల రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ఏర్పడిన గుంతల కారణంగ రాత్రి సమయంలో ఫ్లైఓవర్ పైనుంచి వెళ్లే , వచ్చే వాహనదారులకు ఈ గుంతల వలన వాహన ప్రమాదాలు జరిపే అవకాశం ఉందని అలాగే వేగంగా వెళ్లే వాహనాలకు ఈ గుంతల కారణంగా అనుకోకుండా ప్రమాదాలు జరుగుతాయని ప్రజా ప్రయోజనార్థం గుంతల సమస్యను పరిష్కరించాలని ఫ్లైఓవర్ పై ఏర్పడిన గుంతలను పూడ్చాలని స.హ చట్టంకార్యకర్త,సోషల్వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ : 3 నవంబర్ 2025 సోమవారం రోజు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు కి ఫిర్యాదు దరఖాస్తు చేశారు.
ఆ ఫిర్యాదు పై ఈఈ ఆర్అండ్ బి జిల్లా శాఖకి రాస్తూ అవసరమైన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
బొబ్బిలి సత్యనారాయణ ఫిర్యాదు పై స్పందించిన పెద్దపల్లి జిల్లా ఆర్అండ్ బి శాఖ తేదీ 8 నవంబర్ 2025 శనివారం రోజు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై గల రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చారు.
ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ తన ఫిర్యాదు పై స్పందించి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై ఏర్పడిన రోడ్డు గుంతలను పూడ్చినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.



# యువత మత్తు పదార్థాలు మదక ద్రవ్యాలును విడితే భవిత.

-క్యాన్సర్ వ్యాధిపై అవగాహనతోనే కట్టడి సాధ్యం.....
-జాతీయ క్యాన్సర్ దినోత్సవం పై అవగాహన సదస్సు..
-మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు, . వీటికి దూరంగా ఉండాలి.
- -విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ మానవహారం.



కుందుర్పి, నవంబర్, 8, జనసముద్రం న్యూస్.

సమాజంలో యువత మత్తు పదార్థాలు మదక ద్రవ్యాలును వాడడం విడితేనే భవిష్యత్తు అని, అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహనతోనే కట్టడి సాధ్యమని ఆదేశాగా ప్రజల ముందుకు పయనించాలని వైద్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు.

శుక్రవారం మండల పరిధిలోని ఏనుముల దొడ్డి గ్రామంలో జాతీయ క్యాన్సర్ దినోత్సవంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మానవహారం ర్యాలీని నిర్వహించారు .సమాజంలో యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని,వీటికి యువత దూరంగా ఉండాలని ఎం,ఎల్,హెచ్,పిఏఎన్ఎం,చంద్రప్రభలుపిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వారు విలేఖర్లతో మాట్లాడుతూ గ్రామంలోవిద్యార్థులచేర్యాలీనిర్వహించి మానవహారంగా ఏర్పడి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించి, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. క్యాన్సర్ పై ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటే క్యాన్సర్నుంచిరక్షణపొందడంసులువు అవుతుందన్నారు. అలాగే యువతి, యువకులు మత్తుపదార్థాలు డ్రగ్స్,బీడీ, సిగరెట్,గంజాయి, , విమల్,హాన్స్,వీటికి దూరంగ ఉండాలని పిలుపునిచ్చారు. గుట్కా వల్ల నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. పోరాడుదాం పోరాడుదాం క్యాన్సర్ పై పోరాడుదాం, పొగాకును దూరంగా చేసి ఆరోగ్యవంతంగా జీవిద్దామని , పొగాకు, మద్యం లేని జీవితం ఆనందమయమని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రేమిద్దామని అన్నారు.క్యాన్సర్ కు అందరూ దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు వద్దు ఆరోగ్యమే ముద్దు అని నినాదాలు చేశారు. అందరికీ క్యాన్సర్ పరీక్షలతో ఆరోగ్యవంతమైన భవిష్యత్తును స్క్రీనింగ్ పరీక్షలతో ప్రభుత్వం ఉచితంగా అందరికీ అందించడం జరుగుతుందని అన్నారు.ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందరం కోరుకుందామని అన్నారు .అలాగే క్యాన్సర్ పై అవగాహన నిండు ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. తొలి దశలోనే క్యాన్సర్ ను గుర్తిస్తే ఆయుషు పెంచుకున్న వారమవుతామని అన్నారు.అన్నారు యువత జీవనశైలి మార్చుకొని ఆయుస్సును పెంచుకోవాలన్నారు. స్వీయ పరీక్షల్లో రొమ్ము క్యాన్సర్ గుర్తించడం జరుగుతుందన్నారు. మాంసాహారం వద్దు, శాకాహరము ముద్దు అని, ఆకుకూరలతో ఆరోగ్యంగా ఉందామని మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని తెలిపారు. చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు,విద్యార్థినీ,విద్యార్థులు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు .

# ముక్కామల సురేంద్ర బాబు పెద్ద కర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ



గన్నవరం, నవంబర్ 08 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ )

కృష్ణాజిల్లా గన్నవరం మండలం, ముక్కామల సురేంద్ర బాబు పెద్ద కర్మ కార్యక్రమం శనివారం స్థానిక ఏబీ కన్వెన్షన్ హాలులో జరిగింది.

ఈ కార్యక్రమానికి గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ హాజరయ్యారు.

సురేంద్ర బాబు చిత్రపటానికి డా. వంశీ మోహన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, దివంగతుడి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.అనంతరం, వంశీ మోహన్ సురేంద్ర బాబు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సురేంద్ర బాబు మరణం పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సురేంద్ర బాబు చేసిన సేవలను కొనియాడారు. వారి కుటుంబానికి ఈ బాధను తట్టుకునే శక్తి ఇవ్వాలని భగవంతుడిని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, సురేంద్ర బాబు అభిమానులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరువులు పురుగు మందుల షాపులపై ఆకస్మిక తనిఖీలు

జనసముద్రం నవంబర్ 8 అర్ధవీడు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు



ప్రకాశం జిల్లా,అర్ధవీడు మండలంలోని వెలగలపాయ గ్రామం నందు గల వెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువులు మరియు పురుగు మందుల షాపుపై మండల వ్యవసాయ అధికారి జి. శివగంగ ప్రసాద్ (క్వాలిటీ కంట్రోల్ ) వారు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.

నిల్వల రిజిస్టరు, బిల్ పుస్తకాలు, ఇన్వాయిస్ లు మరియు లైసెన్స్ లను పరిశీలించడం జరిగింది.

అనదికార ఎరువులను గుర్తించి షాప్ యజమాని ఇన కారే శ్రీనివాసుల పై సరైన 6(ఎ) కేసు నమోదు చేస్తున్నట్టు తెలిపారు ఎరువుల మొత్తం విలువ 54,267 రూపాయలు ఉంటుందని తెలిపారు ఎరువులు, పురుగుమందులు కొన్నటువంటి రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వవలెనని డీలర్లకు తెలియజేయడం జరిగింది, అధిక ధరలకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు, బయోమందులకు తప్పనిసరిగా జి1, జి2 మరియు జి3 పర్మిషన్ ఉన్నవి మాత్రమే అమ్మ వలెనని తెలియజేశారు.

# ఆరవెళ్ళపాడు అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ తల్లుల వర్క్ షాప్.



దొనకొండ నవంబర్ 8 జన సముద్రం :

మండలంలో నిఆరవెళ్ళపాడు హబ్ అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ తల్లుల వర్క్ షాపు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిణి మరియు ఐటీసీ ప్రథమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇందులో భాగంగా తల్లులు రెండు గ్రూపులుగా మారి మొదటి గ్రూప్ వారు పిల్లల్లో శారీరక అభివృద్ధి జరిగే విధానం గురించి చార్ట్ మీద రాసి వివరించారు, రెండో గ్రూప్ సభ్యులు శారీరక అభివృద్ధి పెంపొందించడానికి కావలసిన మెటీరియల్ మరియు కృత్యాలను తయారు చేసి వివరించారు.చివరగా తల్లులందరూ కలిసి ఒక ప్రీస్కూల్ కృత్యాన్ని చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్.సుభాషిని, ఐటీసీ ప్రథమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎస్.వెంకట్రావు, అంగన్వాడి కార్యకర్త నాగమణి,ఆయా,తల్లులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

# ప్రధాన డ్రైనేజీ కాలువ పూడిక ను తీయించిన మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్

లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 8



లక్కీరెడ్డిపల్లి టౌన్ నందు ప్రధాన డ్రైనేజీ కాలువ పూడిక తీయించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ గత నెల నుంచి వర్షాల కారణంగా మట్టి, చెత్త, ప్లాస్టిక్ కవర్లు ఇరుక్కు పోయి. బాత్రూం నీళ్ళు వెళ్లక. ఇళ్లలోక తిరిగి వస్తున్నాయి.

రహదారి మీద వెళ్లేటటువంటి మనుషులకు దుర్గంధం ఎక్కువగా వస్తూ ఉండటం వలన పాదచారులు, కాలవచుట్టు ఉన్న గృహస్తులు ఈ సమస్యను షఫీ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా తన సొంత నిధులతో దగ్గరుండి సమస్యను పరిష్కరించడం జరిగింది... పాదచారులు, చుట్టుపక్కల గృహాల వారు చైర్మన్ కు కృతజ్ఞతలు చెప్తూ హర్షం వ్యక్తం చేశారు

# కురుబలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం.

- గుడికట్ల పూజారులకు గౌరవవేతనం అందిస్తాం.
- భైరవానితిప్ప ప్రాజెక్టును మేమే పూర్తిచేస్తాం.
- తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం.
- కేంద్రంతో మాట్లాడి ఆర్ డీటీ లైసెన్సు పునరుద్ధరించాం.
- భక్త కనకదాస జయంతి సభలో మంత్రి నారా లోకేష్.



కుందుర్పి, నవంబర్,8,జనసముద్రం:

తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన కురుబ సోదరులను మరువం అని వారిని తమ , గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి ,నారా, లోకేష్ అన్నారు. శనివారం కళ్యాణదుర్గంలో భక్త కనకదాస 538వ జయంతి సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ. పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు అన్ని విధాలుగా టీడీపీకి అండగా నిలిచారు. ఇప్పుడు మేము బీసీలను బలోపేతం చేయడానికి అన్నివిధాలుగా కృషిచేస్తున్నాం. నేడు చాలా మంచి రోజుని. మహా భక్తుడు కనకదాస గారి జయంతి. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహావిష్కరణ చేయడం, కనకదాస వారి జయంతిని రాష్ట్ర పండుగగానిర్వహించడంనా జీవితంలో మార్చిపోలేని రోజున్నారు.. ఒకే రోజు మూడు పండుగలను కురుబ సోదరులతో కలిసి జరుపుకోవడం నా అదృష్టం. కనకదాస వారు చాలా గొప్ప పాటలతో శ్రీకృష్ణుడిని తన వైపు తిప్పుకున్నారు. ప్రజల్లో దైవ భక్తిని పెంచారు, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఆయన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారు. చిన్నతనంలో బాగా చదువుకున్నారు. సైన్యంలో చేరి యుద్ధాల్లో పాల్గొన్నారు. ఆయన జీవితాన్ని భక్తికి, ప్రజలకు అంకితం చేశారు. ఒక రోజు కనకదాస వారిని ఆయన గురువు నీకు మోక్షం పొందాలని లేదా అని అడిగారు. అప్పుడు కనకదాసు గారు అహంకారం అనేది పోతే మోక్షం వస్తుంది అని చెప్పిన గొప్పవ్యక్తి ఆయన. కనకదాసు వారి జీవితం మనకు స్ఫూర్తి. ఆయన చూపిన మార్గంలో సమాజం నడవాలి.

**భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేస్తాం**

భైరవతిప్ప ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది టీడీపీ, పూర్తిచేసేది కూడా టీడీపీనే. జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. కరువుసీమలో కార్ల పంట పండించిన చరిత్ర టీడీపీది. నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు ఇప్పుడు పరిశ్రమలు తెస్తున్నాం. జిల్లాలో హార్టికల్చర్ కు సాయం అందిస్తాం. తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉన్న జిల్లాను 3వ స్థానంలోకి తీసుకొస్తాం. దశాబ్దాలుగా మన జిల్లాలో ఆర్ డీటీ సంస్థ అనేక సేవలు అందిస్తోంది. హాస్పటల్స్, పాఠశాలలు, స్వయం ఉపాధి పరంగా సేవలు చేస్తున్నారు. వారి లైసెన్సు పునరద్ధరణ ఆలస్యమైంది. నేను బాధ్యతగా తీసుకుని కేంద్రంతో మాట్లాడి ఈ రోజు లైసెన్సును పునరుద్ధరించాం, ఇకపై వారి కార్యక్రమాలను ముందుకు తీసుకెళతాం. బీసీ సోదరులు ఒక విషయాన్ని ఆలోచించాలి. టీడీపీ వల్లే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చింది. 3,132 కి.మీ.లు పాదయాత్ర చేసినప్పుడు ఉపకులాలను కలిశా. మీ సమస్యలను నేరుగా తెలుసుకున్నా, ఆ సమస్యలను పరిష్కరించే వరకు నిద్రపోను. ఫైర్ బ్రాండ్ మంత్రి సవితమ్మ మీకు ఉన్నారు. చెప్పిన పని అయ్యేవరకు ఆమె వదిలిపెట్టరు. బీసీ సంక్షేమ మంత్రిగా ఆమెకు కూడా బాధ్యత ఉంది. ఇచ్చిన హామీలను మనం నిలబెట్టుకోవాలి. ఎంపీ పార్థసారధి కేంద్రంతో పోరాడుతున్నారు, నిధులు తెచ్చేందుకు కష్టపడుతున్నారు. కేంద్రం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలతో కురుబలకు అనుసంధానం చేసి ముందుకు తీసుకెళ్లండి.

**అనంతపురం జిల్లాకు రుణపడి ఉంటాం**

ఉమ్మడి అనంతపురం జిల్లాకు మా కుటుంబం రుణపడి ఉంటుంది. ఎన్టీఆర్ ను 3సార్లు శాసనసభకు పంపించింది. నా మామ నందమూరి హరికృష్ణ గారిని ఒకసారి గెలిపించారు, మరొక మామ బాలకృష్ణను మూడుసార్లు గెలిపించి శాసనసభకు పంపిన గొప్పనేల అనంతపురం. ఈ నేలకు మేము ఎంతచేసినా తక్కువే. మా జీవితాంతం మీకు రుణపడి ఉంటాం. అనంతపురం అంటే టీడీపీ, టీడీపీ అంటేనే అనంతపురం. టీడీపీని కురుబలు గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటూ వస్తున్నారు. కురుబలకు రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్యం వచ్చింది టీడీపీతోనే. కురుబ సోదరులు మొదటి నుండి తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారు. ఎన్టీఆర్ గారి దగ్గర నుంచి చంద్రబాబు గారి వరకు కురుబలు అంటే ప్రత్యేక ప్రేమ. కురుబలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసింది టీడీపీ. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వం కురుబ సామాజికవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. కురుబ కార్పొరేషన్ ను టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కురుబ కమ్యూనిటీకి వివిధ సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.300 కోట్లు ఖర్చు చేసింది. గొర్రెల కొనుగోలుకు సబ్సిడీ రుణాలు, బీమా కూడా ఇచ్చాం. 50% సబ్సిడీతో 4 లక్షల వరకు రుణసౌకర్యం కల్పించాం. కురుబ కమ్యూనిటీ భవనాలు నిర్మించాం. కురుబ సామాజిక వర్గాన్ని రాజకీయంగా టీడీపీ ప్రోత్సహించింది. ఎస్.రామచంద్ర రెడ్డి వారు 14 శాఖలతో మంత్రిగా, ఎంపీగా పనిచేశారు. బీకే పార్థసారధి ఎంపీగా, ఎమ్మెల్యేగా, జడ్పి ఛైర్మన్ గా పనిచేశారు. సవిత గారు గతంలో కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ గా పనిచేసి, నేడు మంత్రిగా పనిచేస్తున్నారు. కురుబ సాధికార రాష్ట్ర సభ్యుడు బస్తిపాటి నాగరాజు గారు ఇప్పుడు కర్నూలు ఎంపీ. అనంతపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, కర్నూలు జడ్పి ఛైర్మన్ బత్తిన వెంకట రాముడు కురుబ సామాజికవర్గానికి చెందిన వారు. చాలా మందికి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవులు కూడా లభించాయి.

**వైసీపీ హయాంలో చీకటిరాజ్యం**

2019 నుంచి 2024 వరకు చీకటి రాజ్యం చూశాం. మన బిడ్డలపై పెట్రోలు పోసి తగులబెట్టారు. బీసీ సోదరుల్లో తిరుగుబాటు వచ్చింది. 94శాతం సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. పాదయాత్రలో కురుబ సోదరులు కనకదాసుగారి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నన్ను కోరారు. వారి కోరిక మేరకు ఈరోజు అధికారికంగా కనకదాసు జయంతిని నిర్వహిస్తున్నాం.

బీరప్ప పేరుతో గుడులను టీటీడీ సహకారంతో కట్టిస్తాం. పూజారులకు త్వరలోనే గౌరవవేతనం అందజేస్తాం. గతంలో కురుబ సోదరులకోసం అనేక కమ్యూనిటీ భవనాలు ప్రారంభించాం. అసంపూర్తిగా నిలిచిపోయిన కురుబ భవనాలను వచ్చే 12నెలల్లో పూర్తిచేస్తాం. ఆదరణ పథకం కింద పనిముట్లు అందించే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తాం. కురుబ సోదరులకు ఇన్సూరెన్స్, షెడ్లు కోరారు. పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్న పవనన్న ఆవుల కోసం షెడ్లు ఏర్పాటుచేస్తున్నారు. ఆయనతో మాట్లాడి కురుబల కోసం షెడ్లు ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. యువగళంలో నేను ఇచ్చిన అన్ని వాగ్దానాలను గుర్తుంచుకున్నాను. నా పాదయాత్రలో నేను కురుబ సమాజాన్ని కలిసి, వారి బాధలను ప్రత్యక్షంగా చూశాను. కనకదాసు వారి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని ఇచ్చిన హామీని నేడు నెరవేర్చాం, బీరప్ప దేవాలయాలను నిర్మించడానికి ప్రభుత్వం సహాయం చేస్తుంది. కురుబ పూజారులకు గౌరవవేతనం జీవో త్వరలో విడుదల చేస్తాం. కురుబల దేవాలయాలకు పూజాధికాల కోసం ఆర్థికసాయం అందిస్తాం. బీమా పథకాన్ని ఎలా అమలు చేయాలో పరిశీలన చేస్తాం. మేత భూములు, దాణా, మందులు, షెడ్లు వంటి సమస్యలను కురుబ సోదరులు నా దృష్టికి తెచ్చారు. వాటన్నింటినీ ప్రజాప్రభుత్వం తప్పకుండా పరిష్కరించి, మీ ఆదాయాన్ని మెరుగుపర్చేందుకు కృషిచేస్తుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి కురుబ సవిత, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎంపీ పార్థసారధి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి ప్రసాద్, ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణి, కురుబ కార్పోరేషన్ ఛైర్మన్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చోరీల్లో సెంచరీ చేశా నన్నేం చేయలేరు!.. సవాలు విసిరిన నిందితుడు

## వీడియో రికార్డును నిందితుడికి చూపిస్తున్న ఎస్పీ ప్రతాప్ శివ శివ కిషోర్ ,ఏ ఎస్పీ సూర్యచంద్రరావు




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి నవంబర్ 8

ఏలూరు : 'ఇప్పటి వరకు బండ్ల దొంగతనాల్లో సెంచరీ చేశా. గతంలో ఎన్నోసార్లు దొరికిపోయా. కొన్నాళ్లకే బయటకొచ్చేశా. పోలీసులు నన్నేమీ చేయలేరు' అంటూ ఓ దొంగ వీడియోలో సవాలు విసిరాడు.

అది చూసిన పోలీసులు అతనితోపాటు ముఠా మొత్తాన్ని అరెస్టు చేశారు. ఏలూరు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. నూజివీడు పరిసర ప్రాంతాల్లో కొన్నాళ్లుగా బైక్లు చోరీ అవుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే దులాయ్ గణేశ్ అలియాస్ నాగపవన్ ఇటీవల 'బైక్ చోరీల్లో సెంచరీ చేశా' అని ఓ వీడియో తీసుకొని, మిత్రులకు పంపాడు. అది సామాజిక వీడియో తీసుకొని, మిత్రులకు పంపాడు. అది సామాజిక మాధ్యమాల ద్వారా పోలీసులకు చేరింది. దీనిపై దృష్టిపెట్టిన పోలీసులు ఇటీవల ఐదుగురితో కూడిన దొంగల ముఠాను పట్టుకున్నారు. వారిని నూజివీడు రెల్లిపేటకు చెందిన దలాయ్ గణేశ్, గాంధీబొమ్మ కూడలికి చెందిన షేక్ మెహర్ బాబా, ఎంఆర్ అప్పారావు కాలనీవాసులు షేక్ ఆసిఫుల్లా, చిత్తూరి అజయ్కుమార్, గొల్లపల్లికి చెందిన చౌటపల్లి సుభాష్గా గుర్తించారు. వారినుంచి 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు వ్యసనాలకు అలవాటు పడి, డబ్బు కోసం చోరీలు చేస్తున్నారని తేలింది. పోలీసులకు సవాలు విసిరిన గణేశే ముఠాలోని ప్రధాన నిందితుడని గుర్తించి.. అతనుచేసిన వీడియో రికార్డు ఆయనకే వినిపించారు. మద్యం మత్తులో అలా మాట్లాడానని, తప్పయిందని నిందితుడు తెలపడం జరిగింది

# మంచి పారిశ్రామికవేత్తను కోల్పోవడం బాధాకరం : యార్లగడ్డ

గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్

విలువలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న మంచి పారిశ్రామికవేత్త ముక్కామల సురేంద్రబాబు ఆకస్మిక మరణం బాధాకరమని ఆయన లేని లోటు పారిశ్రామిక రంగానికి తెలుగుదేశం పార్టీకి తీర్చలేనిదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఇటీవల మరణించిన సురేంద్రబాబు సంస్మరణ సభ శనివారం ఉదయం గన్నవరంలోని ఏపీ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావ్ సురేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.





అనంతరం ఎమ్మెల్యే ప్రసంగిస్తూ కుగ్రామం నుంచి వచ్చి పారిశ్రామిక రంగంలో చెరగని ముద్ర వేసిన సురేంద్రబాబు చిరస్మరణీయుడు అన్నారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దూరంగా ఉన్న పారిశ్రామికవేత్తలతో సహా అనేకమంది అధికారం వచ్చిన వెంటనే మేము మీ పార్టీ అంటూ అధికార పార్టీవైపు రావడం సహజంగా చూస్తుంటామని కానీ సురేంద్రబాబు 2024 ఎన్నికల్లో తనకు బహిరంగ మద్దతు ప్రకటించి తన విజయం కోసం ఎంతగానో కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు. ఆయనకు ఏదైనా అవసరమైతే ఫోన్లో చెప్పమన్నా చెప్పకుండా నేరుగా వచ్చి కలిసి మాట్లాడటం ఆయన సంస్కారానికి నిదర్శనంగా యార్లగడ్డ పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే సురేంద్రబాబు లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని సురేంద్రబాబు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అసెంబ్లీ స్పీకర్అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, కామినేనిశ్రీనివాస్తదితరులు సురేంద్ర చిత్రపటానికి పూలమాలలువేసినివాళులుఅర్పించారు.

## రాములోరినిదర్శించుకున్న రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ విగ్నేష్




**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్ నవంబర్ 8:**
రాష్ట్రక్షత్రియకార్పొరేషన్ చైర్మన్ విగ్నేష్ సూర్యనారాయణ రాజు, రాష్ట్ర డైరెక్టర్ ప్రతాప్ రాజు, వెంకటరమణ రాజు లను శనివారంఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నేత బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయమును దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. ఏకశిలపై వెలసిన సీతారామ లక్ష్మణ మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అర్చకులు ఆలయ విశిష్టతను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో దిలీప్ కుమార్,క్లస్టర్ కో కన్వీనర్ కే సుబ్బరాయుడు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పైన వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్



**( జన సముద్రం) (రాజుపాలెం)**
మండలం కొండమోడు దేవరాం వీరమ్మ కాలనీ నందు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన మరియు ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరము నిర్వహించి తుఫానుల వలన వర్షాలు పడుతున్నాయి కాబట్టి కాచి వడపోసిన నీటిని త్రాగవలెను వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరిచి దోమ కాటు వలన వచ్చే వ్యాధులు ఒకటి మలేరియా రెండు ఫైలేరియా మూడు చికెన్ కన్య 4 డెంగ్యూ 5 సైన్ఫూ మొదలగు వ్యాధులు వస్తాయని వాటి నివారణ తెలియపరచి గ్రామస్తులకు కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి దినచర్య రుతు చర్య యొక్క ప్రాధాన్యత తెలియపరిచి వాత రోగాలకు దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు చర్మవ్యాధులకు సీజనల్ వ్యాధులకు మరియు వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆయుష్ మందులను అందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ పెద్దలు వెంకటేశ్వర్లు సుగుణమ్మ పార్వతి పాల్గొని ఆయుష్ మందులను పంపిణీ. చేయడం జరిగింది .ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 24వ రోజు అన్నదానం సందర్భంగా వెలగల దానిరెడ్డి శ్రీమతి లీలావతి దంపతులు చేతులమీదుగా స్వాములకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:08**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు. 24వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా వెలగల దానిరెడ్డి శ్రీమతి లీలావతి దంపతులు వారి కుమారుడు 1.మణికంఠ కృష్ణారెడ్డి శ్రీమతి దేవి దంపతులు వారు మరియు వారి కుమారుడు 2.దనేశ్వర్ రెడ్డి మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

## లయోలా కాలేజీలో స్కిల్స్ కాంపిటీషన్స్, జిల్లా స్థాయి పోటీలు నిర్వహణ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నవంబర్ 8 :**
లయోలా కాలేజీ లో స్కిల్స్ కాంపిటీషన్స్, జిల్లా స్థాయి పోటీలు నిర్వహణ బాధ్యతలు నిర్వహించిన కొరటా భాస్కర రాజు ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విభాగనికి మూడు లెవెల్స్ లలో మొదటి బహుమతి ,రెండవ బహుమతి,మూడవ బహుమతి సెలెక్షన్స్ చేశారు.
దీని లో భాగంగా పలు పాఠశాలల్లో ప్రాజెక్టులను క్షుణంగా పరిశీలించి వాటిలో ఉత్తమ ప్రదర్శన ఉన్నటు వంటి ప్రాజెక్ట్ ను మొదటి, రెండవ, మూడవ బహుమతిగా ఎంపిక చేశారు .పల్నాడు జిల్లా లోని పాఠశాల విద్యార్థులు అందరూ పాఠశాల నుండి 250 ప్రాజెక్ట్ లు తీసుకొని జీసిడిఓ రేవతి లయోలా కాలేజీ కి రావడం జరిగింది అని, పాఠశాల లో తయారు చేసిన ప్రాజెక్టులను క్షుణంగా పరిశీలించి న్యాయ నిర్ణేత వ్యవహరించిన ఏపీ మోడల్ స్కూల్ గురజాల మండలానికి చెందిన కొరటా భాస్కరరాజు సీనియర్ వి టి ని పల్నాడు జిల్లా డిఈఓ చంద్రకళ చేతుల మీదుగా మోమెంటో స్వీకరించారు.

## సీనియర్ వి టి భాస్కర్ రాజు ని ఘనంగా సత్కరించిన తోటి ఉపాధ్యాయులు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, గురజాల, నవంబర్ 8 :**
లయోలా కాలేజీ లో స్కిల్స్ కాంపిటీషన్స్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహణ బాధ్యతలు నిర్వహించిన కొరట భాస్కర రాజు ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విభాగానికి మూడు లెవెల్స్ లలో మొదటి బహుమతి ,రెండవ బహుమతి,మూడవ బహుమతి సెలెక్షన్స్ చేశారు .దీని లో భాగంగా పలు పాఠశాలల్లో ప్రాజెక్టులను క్షుణంగా పరిశీలించి వాటిలో ఉత్తమ ప్రదర్శనగా ఉన్నటు వంటి ప్రాజెక్ట్ ను మొదటి, రెండవ, మూడవ బహుమతి ఎంపిక చేశారు .పల్నాడు జిల్లా లోని పాఠశాల విద్యార్థులు అందరు అన్ని పాఠశాలల నుండి 250 ప్రాజెక్ట్ లు తీసుకొనగా లయోలా కాలేజీ కి రావడం జరిగిందని ట్రేడ్ లను GCDO జీసిడిఓ రేవతి అన్ని పాఠశాలలో తయారుచేసిన ప్రాజెక్టులను క్షుణంగా పరిశీలించి న్యాయ నిర్ణేత వ్యవహరించిన ఏపీ మోడల్ స్కూల్ గురజాల మండలానికి చెందిన కొరట భాస్కర రాజు సీనియర్ వి టి ని పల్నాడు జిల్లా డిఈఓ చంద్రకళ చేతుల మీదుగా మోమెంటో స్వీకరించారు. దీనిలో భాగంగా ఏపీ మోడల్ స్కూల్ గురజాల ప్రిన్సిపాల్ ఉషశ్రీ మరియు తోటి ఉపాధ్యాయుల సీనియర్ వి టి అయిన కొరట భాస్కర రాజు ను ఘనంగా సత్కరించారు.

## చిరు వ్యాపారులకు చేయూతనిస్తాం : యార్లగడ్డ





**గన్నవరం, నవంబర్ 08 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**
గన్నవరం నియోజకవర్గంలో చిరు వ్యాపారులకు అండగా ఉంటూ వారికి చేయూతనిస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. శుక్రవారం రాత్రి విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బండి వెంకట్రావు (నాని ), అడుసుమిల్లి నవీన్ ల ఆర్థిక సహకారంతో చిరు వ్యాపారులకు ఇద్దరికి టిఫిన్ బండ్లు, నలుగురికి కూరగాయలు విక్రయించుకునేందుకు తోపుడుబళ్ళు, ఒక ప్లాట్ ఫామ్ రిక్షా, వికలాంగులకు రెండు ట్రైసైకిళ్లను ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొని మసీదు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి నమాజ్ లోపాల్గొన్నారు.అనంతరం గ్రామంలోని వినాయకుడి ఆలయానికి వెళ్లిన యార్లగడ్డ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక కమిటీ సభ్యులు ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి, అర్చకుడికి నివాసగృహం, వంటశాల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ముస్లిం సోదరులు ఏ అవసరం వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. చిరు వ్యాపారులకు అండగా ఉండేందుకు తమ ప్రభుత్వం ఉదారంగ రుణాలు ఇస్తున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తోపుడుబల్ పై విక్రయాలు చేస్తున్న చిరు వ్యాపారులకు ఇబ్బందులుకలిగించవద్దనిఅధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, ఎంపీటీసీ సభ్యులు నల్లూరి రవికాంత్, టిడిపి నాయకులు బొప్పన హరికృష్ణ, కోనేరు నాని, కానూరు యుగంధర్, గరికపాటి రామ్మోహన్ రావు, అరవపల్లి రమేష్, ఆదాం షఫీ, ఫరీనా, సాదిక్, ఖయ్యూం నెక్కంటి శ్రీదేవి, నబిగాని కొండ, అద్దేపల్లి సాంబూ, కొల్ల ఆనంద్, కోనేరు సందీప్, జనసేన నాయకులు దుర్గారావు, బిజెపి నాయకులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

## కీ"శే"వెంపటి పున్నయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మమ్మ జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం ప్రతి శనివారం శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో




**జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 8:**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం నందు గాంధీ బొమ్మ సెంటర్లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో300 మందికి అన్న ప్రసాద భోజనాలకు ఈ శనివారం దాతలుగా వెంపటి రామాంజనేయులు ధర్మపత్ని వెంకట్రావమ్మ కుమారుడు అనిల్ కుమార్ ధర్మపత్ని కావ్య యశస్విని మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు, ఈనారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, బళ్లారి ముక్కంటి, అయినవోలు నరసింహారావు, వెచ్చ వాసు, కొత్త మాసు వెంకట రామ్మోహన్రావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, గుండా మహేశ్వరి, చింతల శారద, చిన్ని అనంతలక్ష్మి, ఆతుకూరి అంజని, కే.కుమారి, ఊటుకూరి వెంకాయమ్మ, బళ్లారి పార్వతి ఊటుకూరి వాణి, గుండా ఈశ్వరి, గుండా లక్ష్మి, సూరే రాజ్యలక్ష్మి,కలవల సరోజిని, అయినవోలు నాగమణి, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాల దేవి జన్మదిన వేడుకలు



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, నవంబర్ 08**
ఏలూరు జిల్లా,కొయ్యలగూడెం మండలం,
కొయ్యలగూడెం గ్రామంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నప్పుడు నిజమైన సంతోషం లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాల దేవి అన్నారు ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం కొయ్యలగూడెం లోని ఆమె స్వగృహం వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు
ఈ సందర్భంగా మండలంలోని తిమ్మన్న కుంట గ్రామానికి చెందిన సూలం లక్కీ చరణ్ ప్రమాదానికి గురై ఆసుపత్రి లో చికిత్స పొందేందుకు ఆర్థిక స్తోమత లేమీ తో ఉన్న విషయాన్ని తెలుసుకున్న ఆమె లక్కీ చరణ్ కు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ప్రతి సంవత్సరం ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆమె తెలియజేశారు ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గంలోని పలువురు రాజకీయ నాయకులు అభిమానులు ఆమె జన్మదిన వేడుకలలో పాల్గొని భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు దేవి కి పలువురు మాజీ మంత్రులు శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్సీలు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు రాజకీయ నాయకులు అభిమానులు చరవాణిల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలుపగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆమె అభిమానులు నేరుగా ఆమె జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం మండల పరిషత్ అధ్యక్షులు గంజి మాల రామారావు వైసీపీ కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తుమ్మలపల్లి గంగరాజు పట్టణ అధ్యక్షులు నూకల రాము సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్ బయ్యనగూడెం గ్రామ సర్పంచ్ లింగం శెట్టి అనంతలక్ష్మి శ్రీనివాస్ డిప్పకాయలపాడు గ్రామ సర్పంచ్ సున్నం శాంతి కుమారి పూలపల్లి రవికుమార్ తోర్లపాటి శ్రీనివాస్ నికర నాగేశ్వరరావు మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్ కే బాజీ మండల పరిషత్ విప్ గంటా శ్రీనివాసరావు గంటా రాంబాబు టిడిపి రవి సీతయ్య టిడిపి వెంకట్రావు ఎంపీటీసీ తేలే శ్రీనివాస్ మారిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ పీస్ పోస్టర్ కాంటెస్ట్ 2025-26



**%జనసముద్రంన్యూస్:బిక్కవోలు నవంబర్:08**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మధ్యాహ్నం రెండు గంటలకు లయన్స్ క్లబ్ గొల్లల మామిడాడ శ్రీ సూర్య ఆధ్వర్యంలో 13 సంవత్సరాల లోపు పిల్లలకు పీస్ పోస్టర్ కాంటెస్ట్ నిర్వహించారు ఈ కార్యక్రమం చర్ల శ్రీనివాసరెడ్డి సారధ్యంలో డ్రాయింగ్ టీచర్లు రమణమూర్తి ఆదినారాయణ పర్యవేక్షణలో
ఈ పోటీ నిర్వహించారు.పీస్ పోస్టర్ పోటీకి అధికారిక ఇతివృత్తం గా అందరం ఒకటిగా అనే అంశాన్ని ఇవ్వడం జరిగింది ఈ ఇతివృత్తం ప్రధాన ఉద్దేశం ప్రపంచ ఐక్యత, సామరస్యం మరియు శాంతి పట్ల వారి దార్శనికతను కళ ద్వారా వ్యక్తం చేయడానికి యువ మనస్సులను ప్రోత్సహించే శక్తివంతమైన మరియు సమయోచిత సందేశం.
ఈపోటీయువతలోశాంతిఅవగాహననుపెంపొందించడానికి ఒక ప్రత్యేక వేదికగా ఉపయోగపడుతుంది అని లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఆర్ ఏ ఆర్ కే చౌదరి తెలిపారు.ఈ పీస్ పోస్టర్ కాంటెస్ట్లో పాల్గొనడానికి నవంబర్ 15, 2025 నాటికి 11, 12, లేదా 13 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులని ఆ విధంగానే పాఠశాలలో ఆరు ఏడు ఎనిమిది తరగతుల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని చౌదరి తెలిపారు. లయన్స్ క్లబ్ స్థాయిలో గెలుపొందిన పోస్టర్ డిస్టిక్ లెవెల్ కి వెళ్తుందని అక్కడ మొదటి బహుమతి గెలుపొందిన పోస్టర్ మల్టిపుల్ లెవెల్ కాంటెస్ట్కు పంపబడుతుంది
ఈ పీస్ పోస్టర్ పోటీల వల్లయువతను చిత్రలేఖనంపై నిమగ్నం చేయడానికి అద్భుతమైన అవకాశం అని ఆర్ ఏ ఆర్కే చౌదరి అన్నారుమీ క్లబ్ యొక్క ప్రజా ప్రతిష్ట మరియు కమ్యూనిటీ ఉనికిని మెరుగుపరుస్తుందని యువ ప్రతిభను ప్రోత్సహించడానికి మరియు శాంతి సందేశాన్ని వ్యాప్తి చేయడానికి అవకాశం ఉందనిగెలుపొందిన ఎంట్రీలకు డిస్ట్రిక్ట్ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని చౌదరి తెలిపారు.
క్లబ్ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ గొల్లలమామిడాడ శ్రీ సూర్య ఆధ్వర్యంలో బాలల దినోత్సవం రోజున బహుమతి ప్రధానోత్సవం చేయడం జరుగుతుందని తెలియజేశారు.
కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ దర్శకులు లయన్ ద్వారంపూడి యువ రాజారెడ్డి,డ్రాయింగ్ టీచర్లు మూర్తి,ఆదినారాయణ,లయన్స్ క్లబ్ ప్రతినిధులుపప్పురామకృష్ణారెడ్డి,చత్రపతిశివాజీ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## ప్రజా సమస్యలకు జవాబుదారి ప్రజా దర్బార్..!

## అధికారుల స్పందనలో అలసత్వం వద్దు..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 8:** ప్రజా సమస్యలకు జవాబుదారీ వేదిక "ప్రజా దర్బార్" అని పల్నాడు జిల్లా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.., అనేక సమస్యలపై ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల మెట్లెక్కుతుంటే.., అవి అక్కడ సత్వర పరిష్కారం లభించకుంటేనే, ఎమ్మెల్యే ఇంటి గడప తొక్కాల్సిన పరిస్థితి వస్తోందని వివరించారు. సమస్య ప్రాథమిక దశలోనే స్థానిక అధికారులు పరిష్కరిస్తే.., ప్రజాప్రతినిధుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రజాదర్బార్ లో ప్రజలిచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తోందని వెల్లడించారు.

**ప్రజాదర్బార్ కు వచ్చిన 56 అర్జీలు..!**

ఎమ్మెల్యే జూలకంటి అధ్యక్షతన నిర్వహించిన ఈ ప్రజా దర్బార్ లో వివిధ సమస్యలపై ప్రజలు 56 అర్జీలు అందించారు. వీటిల్లో దాదాపు ఎక్కువ శాతం వైసీపీ హయంలో జరిగిన భూకబ్జాలు, భూ మాఫియా, స్థల వివాదాలు, కొత్త పింఛన్లు అందించాలని, చీట్ చేసి రౌడీయిజం చేస్తున్న వారిపై ఫిర్యాదు వంటి పలు అంశాలపై కక్షిదారులు అర్జీల రూపంలో ఫిర్యాదులు అందించారు.

దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పరిష్కారానికి సంబంధిత అధికారులకుసూచించారు. తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళి, మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్, వెల్దుర్తి ఎస్సై సమందర్ వలి, వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు, టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, టీడీపీ సీనియర్ నాయకులు జూలకంటి చిరంజీవి రెడ్డి, యువ నాయకులుజూలకంటి అక్కిరెడ్డి, కేశిరెడ్డి హనిమిరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం నవంబర్ 8**

లక్కిరెడ్డిపల్లె మండలం లో విత్తనాల పంపిణీ కేంద్రాన్ని జిల్లా పకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్ తనిఖీ చేయడం జరిగినదని వ్యవసాయ అధికారులు తెలియజేశారు వేరుశనగ, మామిడి లో రబి డ్రై సోయింగ్ మార్పుల గురించి జిల్లా నుండి డిపిఎం ఎన్ ఎఫ్ ఎఫ్ రమణ నాయక్ స్టేట్ నుండి ఎన్ ఎఫ్ ఎఫ్ ఆదిత్య ఫీల్డ్ ఆర్ బి సి సెంటర్లో విత్తన కిడ్స్ అలాగే రైతులకు ఐదు మందికి విత్తన కిడ్స్ ఇచ్చి ఇవి వేసుకోవడం వల్ల భూమి సారవంతంగా ఉండి అనేక రకాల పోషకాలు అభివృద్ధి అయి హ్యూమస్ తయారు అవుతుందని డిపి రైతులకు తెలియసేయడం జరిగినది

ఈరోజు లక్కిరెడ్డిపల్లి మండలం లక్కిరెడ్డిపల్లి యూనిట్ గాండ్లపల్లి గ్రామంలో చంద్ర వేరుశనగ లో షోయింగ్ విత్తనాలు కిట్టు ఇచ్చి డిపిఎం సమక్షంలో చూపించారు అలాగే దపేపల్లి దీన్నిపాడు యూనిట్లలో కూడా ఆర్ డి స్ వేరుశనగ 10 రకాల విత్తనాలు, మావిడిలో 20 రకాలవిత్తనాలుభూమిలోచళ్ళుకోవడంవల్ల ఉపయోగాలు నేల సారవంతము గురించి వివరించడం జరిగింది అలాగే ఘణ ద్రవ జీవామృతాలు గురించి కూడా వివరించడం జరిగింది అలాగే ఈ కార్యక్రమంలో మండలప్రకృతివ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ, హర్ష మోడల్మేకర్సరస్వతి యూనిట్ ఇంచార్జిగంగిరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి,గణేష్,ధనలక్ష్మి,అంజనమ్మ వీరారెడ్డి, కనకమ్మ,, వెంకటప్ప, మహేంద్ర నరేష్ సురేఖ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## భవిష్యత్తులో మరెన్నో సేవలను దేశానికి చేరవేయాలి.

**-యన్,యస్,యస్,వాలింటరు కు హర్షం, అభినందనలు.**
**-బసాపురంలో ముగిసిన జాతీయ సేవా పథకం కార్యక్రమం .**
**-మూడు నమ్మకాలును ప్రజలు విడనాలి.**
**-అవగాహనతోనే బాల్య వివాహాలును అడ్డుకట్టు సాధ్యం.**



**కుందుర్పి, నవంబర్, 8, జనసముద్రం న్యూస్:**

భవిష్యత్తులో యన్, యస్, యస్, వాలంటీర్లు ఆధ్వర్యంలో దేశానికి మరెన్నో సేవాలును మీరు చేరవేయాలని బసాపురం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు, సూచించారు. శనివారం మండల పరిధిలోని బసాపురం గ్రామంలో కుందుర్పిలో ఋషి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ ఎడవ దినం ఈ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ పాఠశాలల ఈ కార్యక్రమం కొనసాగినది. పివో, మణికంఠ మాట్లాడుతూ. జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్, గురించి విద్యార్థులకు నిశితంగా వివరించి చైతన్యపరిచారు. మండలంలో పలు గ్రామాల్లో బాల్య వివాహాలు నేటికి గుట్టు చప్పుడు కాకుండా కర్నాటక సరిహద్దు ప్రాంతం గ్రామాలులో జరుగడం బాధకరం అన్నారు. సమాజంలో పిల్లలు తల్లి తండ్రులుకు అవగహన రాహిత్యం, నిరక్షరాస్యత కారణంగానే బాల్య వివాహాలు జరుగుతున్నారు.

అదేవిధంగా మూడ నమ్మకాలును ప్రజలు విడ నాడి,శాస్త్రీయదృక్పథంనుఅలవరుచుకోవాలనిచెప్పారు. గ్రామాలులో జరిగే బాల్య వివాహాలును విద్యార్థులు,వీరీ తల్లిదండ్రులు అవగాహనతోనే అడ్డుకట్టు సాధ్యంని ,ఆ దిశగా ముందుకు పయనించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు . బాలికలు బాల్య వివాహాలును ప్రోత్సాహానికి గురి కాకుండా విద్యా అభ్యసం చేసుకోవాలని సూచించారు.

గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఫుట్బాల్ కోర్టులో వేపుగా పెరిగిన పిచ్చిచెట్లు,గడ్డిని విద్యార్థులు ను తొలగించి సేవా భావాన్ని చాటుకున్నారు.

ఈసందర్భంగాఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ. జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సేవా బావం మాటున బసాపురం గ్రామంలో పలు కార్యలయాలు, గ్రామం లో సేవ దృక్పథంతో కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు ను హర్షించి, అభినందించారు.

తొలిగించి జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ పివో వాలింటరులు , అధ్యాపకులు శుభ్ర పరిచి సేవా భావాన్ని చాటుకున్నారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల , ప్రిన్సిపాల్,టీ,అరుణ, అధ్యాపకులు,వాలింటరులు విద్యార్థులు, ఆపాఠశాల, ఉపాధ్యాయులు,ఆ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎన్.ఆర్.ఐ దంపతులు రమాదేవి రెడ్డి అమర్ నాథ్ రెడ్డి



**ముక్కవారిపల్లి, జనసముద్రం న్యూస్ నవంబర్ 8**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ముక్కావారి పల్లె వాస్తవ్యులు గోళ్ళ. అమర్ నాథ్ రెడ్డి, గోళ్ళ. రమాదేవి రెడ్డి ,ఎన్.ఆర్.ఐ దంపతులు వారి ముద్దుల కుమారుడు గోళ్ళ. వైభవ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు రమాదేవి, అమర్ నాథ్ రెడ్డి దంపతులు ముక్కా వారి పల్లె తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ప్రత్యేకమైన అద్భుత అన్నదాన కార్యక్రమం జరిపించి మానవత్వం చాటుకున్నారు అనంతరం వంట ఏజెన్సీ వర్కర్లకు ఇద్దరికీ ఒక్కొక్కరికి 6000 చొప్పున జీతం అందించి మానవత్వం చాటుకున్నారు ప్రస్తుతం ప్రతి ఒక్కరు ఉన్న వారిని ఆహ్వానించి ఉన్నవారికి కడుపు నింపి సెలబ్రేట్ చేసుకుంటున్నా ఈ రోజులలో శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమును గుర్తించి ఎంతోమంది ఆకలి తీర్చిన గోళ్ళ. వైభవరెడ్డి పుట్టినరోజు 08/11/2025 న చిన్నారుల, ఓయో వృద్ధుల , దివ్యాంగుల,మధ్యన కేక్ కట్ చేసి ఆశ్రమంలోని చిన్నారులు దివ్యాంగులు ఓయో వృద్ధులు ప్రత్యేక పండుగ చేసుకున్నారు సాయంత్రం అందరికీ అల్పాహార భోజనం స్వయంగా వడ్డించిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి మరియు ఆశ్రమ బృందం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య, వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్ జీవన్ జ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం బృందం ఆరోగ్య పరిరక్షకులు చల్లా లక్ష్మీక రెడ్డి, భగవద్గీత బోధకులు విజయ భారతి రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పండుగ వాతావరణము లాగా జరిపించారు

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి అనడం రాజ్యాంగ వ్యతిరేకం.

**- సోయం బాబురావు,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల తీరుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలి..**
**- గిరిజన సంగం జిల్లా కార్యదర్శి లావుడియా ఎర్రనాయక్,రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ డిమాండ్.**



**దామరచర్ల మండలం. నవంబర్ 08.(జనసముద్రం న్యూస్):**

గత 50 సంవత్సరాలుగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లు అనడం రాజ్యాంగ వ్యతిరేఖమని గిరిజన సంఘం నాయకులు అన్నారు,మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం మండల మహాసభ నిర్వహించి అనంతరం ఎర్రా నాయక్,రవినాయక్ మాట్లాడుతూ గత పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడిగా ఆనాడున్న సోయం బాబురావు ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ధి పొందారని కొంతమంది బిజెపి పార్లమెంటు సభ్యులతో సంతకాలు చేయించి ప్రధానినరేంద్రమోడీకి మెమోరాండం సమర్పించారని అన్నారు,బిజెపి సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారని వీరు వ్యక్తిగతంగా చేస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీ విధానమా అనేది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు,గతంలో కూడా అనేకసార్లు సుప్రీంకోర్టు,హైకోర్టులలో కేసులు వేసినా ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేశారని అయినా సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లాంటి కొంత మంది పరిష్కారం కానీ రాజ్యాంగ వ్యతిరేక డిమాండ్ ను పదే పదే ముందుకు తెస్తూ న్యాయ స్థానాల్లో కావాలని కేసులు వేస్తూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని వీరికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కోట్లాదిమంది ఆదివాసి గిరిజనుల హక్కులను షెడ్యూల్డ్ ప్రాంత రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 కు వ్యతిరేకంగా పోరాడాలని హితవు పలికారు,షెడ్యూల్ ప్రాంతంలో 100 శాతం స్థానిక గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ గత 25 ఏళ్లుగా అమలైన జీఓ నెంబర్ 3ను సుప్రీంకోర్టు కొట్టి వేసి ఐదేళ్లు గడుస్తున్నా కొత్త జీవో కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు పోరాడటం లేదని అన్నారు,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 1/70 చట్టం,పీసా చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల భూములు అటవీ సంపదను బడా కార్పొరేట్లకు, భూస్వాములకు కట్టబెడుతున్నా ఆ పార్టీలోని గిరిజన ప్రజాప్రతినిధులు ఒక్క మాట మాట్లాడటం లేదని గిరిజన బంధు తరహాలో ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు ఇస్తాం ప్రతి గిరిజన గూడెం తండాల పంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు ఇస్తాం పోడు భూములకు హక్కులు కల్పిస్తాం మైదాన ప్రాంతంలో ఐటిడీఏలను నిర్మిస్తాం రిజర్వేషన్లను 10 నుండి 12 శాతానికి పెంచుతామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన15రకాలహామీలపై గిరిజనులు పోరాడకుండా దృష్టిని మళ్లించడానికే కుట్రపూరితంగా ఆ పార్టీ వ్యవహరిస్తుందనే అనుమానాలు కలుగుతున్నాయని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేశామనే పేరుతో సోషల్ మీడియాలో అవాస్తవాలు మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణ సృష్టించే వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు బిజెపి,కాంగ్రెస్ పార్టీలమాయలో గిరిజనులు పడొద్దనివిజ్ఞప్తి చేశారు, అనంతరంతెలంగాణగిరిజనసంఘం

మండలఅధ్యక్ష,కార్యదర్శులుగా సభావ పాపానాయక్, ఆంగోత్ కాంతారావు తో పాటు 11 మందితోనూతనకమిటీని ఎన్నుకున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు వినోద్ నాయక్,శ్రీహరి,చంద్రకళ, దయానంద్,బాలు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లె విద్యాశాఖ ఎంఐస్ కోఆర్డినేటర్ కు ఘన సన్మానం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 8**

లక్కిరెడ్డిపల్లె మండలం విద్యాశాఖ కార్యాలయం నందు ఎంఐఎస్ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహించి 2025 డియస్సి నందు స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ ఉద్యోగానికి ఎంపికైన తిరుపతి రామాంజనేయులు ను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తరుపున ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చక్రె నాయక్, వెంకటసుబ్బయ్య, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా మీడియా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, జిల్లా సేవ ప్రముఖ్ మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు, మండల ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి సాయిచరణ్ యాదవ్, నాగరాజు, శ్రీనివాసులు వివిధ ఉపాధ్యాయ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**పినపాక ,నవంబర్ 8, జన సముద్రం న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జానంపేట గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కోసం తెలంగాణ ప్రజల కోసం కష్టపడి ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పించిన మన ప్రియతమ నాయకులు సీఎం రేవంత్ రెడ్డని, తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం ఇచ్చిచ్చిన వ్యక్తి భారతదేశంలో మొదటి వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. తెలంగాణ ప్రజలు అందరూ సన్న బియ్యం తోటి తింటున్నారని. ఒక తల్లి కి నలుగురు ఐదుగురు కొడుకులు ఉంటారు కానీ అన్నం పెట్టే కొడుకు లేదని కానీ నేటి రోజున అన్నం పెట్టిన కొడుకు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి మూడు వేల 500 ఇల్లు ఇచ్చి ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకున్న వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రాష్ట్ర ప్రజలందరూ అభినందిస్తున్నారు. కొంతమంది నాయకులు కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జానంపేట ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంబాల దంపతుల ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం ఘనంగా లక్ష్మి గణపతి హోమం.

**గోకవరం జన సముద్రం న్యూస్ నవంబర్ 08.**

సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా గోకవరంతంటికొండరోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు,బీజేపీనాయకులు కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులచే, అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ లక్ష్మీ గణపతి హోమాన్ని, శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో ప్రతి నెల లోక కళ్యాణార్థం లక్ష్మి గణపతి హోమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, కంబాల శ్రీనివాసరావు తెలిపారు. లక్ష్మీ గణపతి హోమానికి గురు స్వాములు, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అయ్యప్ప స్వాములకు కంబాల శ్రీనివాసరావు ఉదయం పూట వడీ ఏర్పాటు చేసారు. అనంతరం మధ్యాహ్నం పలు రకాల వంటకాలతో ఘనంగా బిక్ష ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram